

ESTD : 1999

విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

స్టేట్ విజన్
STATE VISION

గురువారం 5-11-2026 పేజీలు : 16

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధిపై మంత్రి పొన్నం సమీక్ష



7 పేజీలో...

పిల్లల చిరునవ్వే ప్రభుత్వానికి పెద్ద బహుమతి..

- యూనిఫాంపై పిల్లల మాటే ఫైనల్!
- యూనిఫాం ఎలా ఉండాలో పిల్లలే చెప్పాలి : సీఎం రేవంత్ రెడ్డి
- వచ్చే ఏడాది స్కూల్ తెరిచిన రోజే కొత్త యూనిఫాం, కొత్త బ్యాగ్, పూర్తి కిట్
- 95 శాతం పంపిణీ పూర్తి.. మిగిలిన 5 శాతం వెంటనే పూర్తి చేయండి

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 04, విజన్ ఆంధ్ర: ప్రభుత్వ పాఠశాలల పిల్లల విషయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరోసారి తన ప్రత్యేక శ్రద్ధను చూపించారు. పిల్లలకు ఇచ్చిన యూనిఫాంలు నచ్చాయా? రంగు బాగుందా? డిజైన్ నచ్చిందా? అని అధికారులను కాదు, నేరుగా పిల్లలనే అడిగి తెలుసుకోండి అని ఆదేశించారు. పిల్లల అభిప్రాయమే (ఫీడ్‌బ్యాక్) తదుపరి నిర్ణయాలకు ఆధారం కావాలని స్పష్టం చేశారు. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, కిట్ల పంపిణీపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.



13 పేజీలో...

కోయిలకొండ మండలంలో సంచలనం

సృష్టించిన సునీత హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్.. జైలుకు తరలింపు



15 పేజీలో...

ప్రభుత్వ విద్యాసంస్థలు, వైద్య సేవలపై తనిఖీ

- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



6 పేజీలో...

పి ఓ సి ఎస్ ఓ కోర్టు సంచలన తీర్పు

ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి, నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర బ్యూరో) : మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధిస్తూ పి ఓ సి ఎస్ ఓ , ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఐదేళ్ల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడిపై ఐపిసి,సెక్షన్ 376 ఏ బి పి ఓ సి ఎస్ ఓ , చట్టం సెక్షన్ 5(ఎం) r/w 6 కింద కేసు నమోదైంది. పోలీసులు పక్కా ఆధారాలతో చార్జిషీట్ దాఖలు చేయగా, సాక్షుల వాంగ్మూలాలు, ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడిని దోషిగా నిర్ధారించారు.

తీర్పు వివరాలు:

– 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష,

– రూ.5,000 నుండి రూ.20,000 వరకు జరిమానా,

– బాధితురాలికి ప్రభుత్వం తరఫున రూ.4 లక్షల పరిహారం ఇవ్వాలని ఆదేశించింది.

మైనర్ బాలికలపై లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం అందించేందుకు కట్టుబడి ఉన్నామని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. ఈ తీర్పుతో బాధిత కుటుంబానికి న్యాయం జరిగిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

30 సెకన్ల వాయిస్ ఓవర్:

ఐదేళ్ల బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష! పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడిని దోషిగా నిర్ధారించిన కోర్టు, 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు జరిమానా విధించింది.

కడెం నీటిని విడుదల చేయాలని రోడ్డెక్కిన అన్నదాతలు

9 పేజీలో...

రూ.1.43 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం..

- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

9 పేజీలో...

కొత్తపల్లిలో లేగదుడులకు నట్టల మందు వేయించిన సర్పంచ్ గాదెపాక విష్ణు కుమార్



- గ్రామ వార్డు సభ్యులు దాసరి రాజేష్, పశు వైద్యాధికారి డా. దేవి, రైతులు భాస్కర్, పరమేష్ తదితరుల భాగస్వామ్యం

లింగాల గణపురం నవంబర్ 3 (విజన్ ఆంధ్ర) జనగాం జిల్లా లింగాల గణపురం మండలంలోని

కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గాదెపాక విష్ణు కుమార్ గారి ఆధ్వర్యంలో లేగదుడులకు నట్టల మందు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు దాసరి రాజేష్, వనపర్తి ప్రభుత్వ పశు వైద్యశాల డాక్టర్ దేవి, రైతులు భాస్కర్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. పశువుల ఆరోగ్యానికి మందు వేయడం ద్వారా రైతులకు ఉపయోగకరమని సర్పంచ్ తెలిపారు.

3కోట్ల ఓట్ చోరీ కాంగ్రెసే

- బీజేపీ నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్



ఆర్మూర్ రెవెన్యూ డివిజన్ నిజామాబాదు జిల్లా, నవంబర్ 04:- దేశంలో మూడు కోట్ల ఓట్లు అక్రమ వలసదారులవేవారిలో ఒక్కరికీ ఓటు హక్కు దక్కనివ్వం అని నిజామాబాదు బి. జె. పి నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ అన్నారు.ఇటీవల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహా పాదయాత్రలో భాగంగా బీజేపీ నాయకులు అబ్బగోని అశోక్ గౌడ్ పాల్గొని మా ప్రతినిధి తో వ్యాఖ్యానించారు.కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ (ꟻ×=) ప్రక్రియపై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు పాద యాత్రలు చేపడుతున్నట్లు అశోక్ గౌడ్,బి. ఆర్. నర్సింగ్ రావు మాట్లాడుతూ దేశంలోకి చొరబాటుదార్ల ఓట్లతో గెలవాలనుకుంటున్నరనే ఉద్దేశంతో కాంగ్రెస్ ఢిల్లీ ధర్నాతో ప్రజల్ని మోసం చేయడం అనే విషయాన్ని యావత్ ప్రజానికం గమనిస్తున్నారని అన్నారు.ప్రజాస్వామ్య పరిరక్షణకు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బీజేపీ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని వారు బి. జె. పి కార్యకర్తలకు విజ్ఞప్తి చేసారు.

తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

- మంగోలు మిషన్ భగీరథ ప్లాంట్‌ను పరిశీలించిన నవీన్ మిట్టల్
- 75 ఎంఎల్‌డీ రిజర్వాయర్, ఫిల్టర్ హౌస్, ల్యాబ్ తనిఖీ
- మల్లన్నసాగర్ తిప్పారం పంప్‌హౌస్‌ను సందర్శించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

కుకునూరుపల్లి, నవంబర్ 04,విజన్ ఆంధ్రలి గ్రామీణ ప్రాంతాలకు నిరంతరంగా నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ సూచించారు. బుధవారం కుకునూరుపల్లి మండలం మంగోలు గ్రామ శివారులోని మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్లాంట్‌లోని ఫిల్టర్ హౌస్, ల్యాబ్, 75 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల క్లియర్ వాటర్ రిజర్వాయర్‌ను తనిఖీ చేశారు. గ్రిడ్ ద్వారా గ్రామాలకు జరుగుతున్న నీటి సరఫరా, నిల్వ సామర్థ్యం, పంపింగ్ వ్యవస్థ, పైపులైన్ల పనితీరు, నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సరఫరాలో అంతరాయాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా తిప్పారం గ్రామంలోని మల్లన్నసాగర్ రా వాటర్ పంప్‌హౌస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హైమావతి ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి



మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్‌సీ కృపాకర్ రెడ్డి, సీఈ రామచంద్ర, ఎస్ఈలు వెంకట్ రెడ్డి, రాజయ్య, ఎంపీడీఓ మహబూబ్ అలీ, తహసీల్దార్ వేణుగోపాల్, ఆయా గ్రామాల సర్పంచ్ లు ఆకుల భద్రప్ప, మధుమోహన్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేయండి - ఏవో శ్రీదేవి

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ (KBA) కార్యక్రమం

మెదక్ /రేగోడు నవంబర్ 04(విజన్ ఆంధ్ర) : రేగోడ్ మండలంలో యాసంగిలో వరి పంటకు బదులుగా మండల రైతులు ప్రత్యామ్నాయ పంటలైనటువంటి నూనె గింజలు,పప్పుదినుసులు ,జొన్న పంటలను వేయాలని అన్నారు.సాగులో రైతులు పంట మార్పిడిని పాటించాలని మండల వ్యవసాయ అధికారిని శ్రీదేవి రైతులకు సూచించారు. బుధవారం గజవాడ పంచాయతీ కార్యాలయంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ (ఖదీూా) కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో నిర్వహించి రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నేల పరీక్షల ఆధారంగా ఎరువులు



వినియోగించడం, సమతుల్య ఎరువుల యాజమాన్యం, పంట అవశేషాల నిర్వహణ , నీటి సంరక్షణ పై అవగాహన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, గ్రామ ఉపసర్పంచ్ గంగన్న, పంచాయతీ సెక్రెటరీ రమేష్ , వ్యవసాయ విస్తరణ అధికారిని అంబిక, రైతులు పాల్గొన్నారు.

మల్లంపల్లిలో ఎంపీడీవో కార్యాలయమా.. అర్ధరాత్రి అడ్డానా?

- రాత్రి 10 గంటలైనా తెరిచే ఉన్న కార్యాలయం.. అసలు లోపల ఏం జరుగుతోంది?
- ప్రభుత్వ కార్యాలయానికి పని వేళలున్నాయా? లేవా? జిల్లా ఉన్నతాధికారులు నిద్రపోతున్నారా?

మల్లంపల్లి, నవంబర్ 3 (విజన్ ఆంధ్రా): ప్రభుత్వ కార్యాలయాలకు పని వేళలు ఉంటాయి.. ప్రభుత్వ పాలనకు నియమ నిబంధనలు ఉంటాయి.. ప్రజాధనంతో నడిచే కార్యాలయాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. కానీ మల్లంపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం రాత్రి 10 గంటల సమయంలోనూ తెరిచి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

పగటిపూట ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందో లేదో తెలియదు కానీ.. రాత్రి 10 గంటలైనా కార్యాలయం తలుపులు తెరిచి ఉండటం వెనుక అసలు కారణం ఏమిటి? కార్యాలయంలో ఏ పనులు జరుగుతున్నాయి? ఎవరి ఆదేశాలతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు? ఉన్నతాధికారులకు ఈ విషయం తెలుసా? రాత్రి వేళల్లో ప్రభుత్వ కార్యాలయాన్ని నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చింది? ఇది అత్యవసర ప్రభుత్వ పనులా? లేక అధికారుల ప్రత్యేక వ్యవహారమా?

ప్రభుత్వ కార్యాలయాలు వ్యక్తిగత ఇష్టానుసారంగా నడిచే కేంద్రాలు కావు. ప్రతి పనికి ఒక విధానం, ప్రతి అధికారికి ఒక బాధ్యత ఉంటుంది. ప్రజలకు తెలియకుండా కార్యాలయాలు రాత్రి వేళల్లో కొనసాగితే అనుమానాలు రావడం సహజం. అందుకే ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి తక్షణమే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

కార్యాలయంలో రాత్రి వేళల్లో ఎవరు ఉన్నారు? ఏ ఫైళ్లపై పని



జరిగింది? ఏ విధమైన అధికారిక కార్యకలాపాలు నిర్వహించారు? అనే అంశాలపై విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజల ప్రశ్న ఒక్కటే.. ప్రభుత్వ కార్యాలయం ప్రజల కోసమా? లేక ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేని వ్యవస్థగా మారిందా? రాత్రి 10 గంటల వరకు ఎంపీడీవో కార్యాలయం తెరిచి ఉండటంపై అధికారులు నోరు విప్పుతారా? ఉన్నతాధికారులు విచారణకు ఆదేశిస్తారా? అన్నది ఇప్పుడు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.



కంచర్లలో గ్రామంలో కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో

రైతులకు దీపావళికానుకగా

పాల క్యాన్లను, పేనీలు పంపిణీ కార్యక్రమం..

భిక్కనూర్ నవంబర్4 (విజన్ ఆంధ్ర) : భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామంలో (ఎంపీఐ) దీపావళి కానుకగా పాల క్యాన్లను. పెనీలు. పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పడి రైతు లబ్ధిదారులైన రైతులకు ఈ క్యాన్లను అందజేశారు. పాడి రైతులను ప్రోత్సహించడంలో భాగంగా డెయిరీ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో కామారెడ్డి మేనేజర్ పడకంటి సాయికుమార్, సూపర్వైజర్ బొట్ల ప్రవీణ్, డెయిరీ ప్రెసిడెంట్ పెంటల శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ ముఖ్య ధ్యేయమని, రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని ప్రోత్సాహకాలు అందిస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ముధోల్:04నవంబర్:విజన్ ఆంధ్ర రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైన సంఘటన ముధోల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంమండల కేంద్రానికి చెందిన మదయోల్ల రాజు తరోడ నుండి ముధోల్ కు ద్విచక్ర వాహనంపై బుధవారం వస్తుండగా రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సమీపంలో అదుపు తప్పడంతో కాలికి తీవ్రగాయాలయ్యాయి. దీంతో గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. వెంటనే 108 సిబ్బంది ఈఏంటీ మాధవ్,పైలెట్ వెంకటేష్ బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాధితుని వద్ద ఉన్న రూ. 9900 లను108 సిబ్బంది పోలీసులకు అందజేయడంతో వారిని పలువురు అభినందించారు

ఆరుతడి పంటల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలి



దౌల్తాబాద్,నవంబర్ 4(విజన్ ఆంధ్ర): ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని దుబ్బాక వ్యవసాయ సహాయ సంచాలకులు కాంపాటి మల్లయ్య సూచించారు. నీటి వనరులపై ఆధారపడకుండా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇందుకు అవసరమైన విత్తనాలను రైతులకు ముందుగానే అందుబాటులో ఉంచాలని విత్తన డీలర్లకు ఆదేశించారు. బుధవారం దౌల్తాబాద్ రైతు వేదికలో విత్తన డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఏడీఏ కాంపాటి మల్లయ్య మాట్లాడారు ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా పంట నష్టాలను కొంతవరకు తగ్గించుకోవచ్చని తెలిపారు.

రైతులకు అవసరమైన మొక్కజొన్న, పొద్దుతిరుగుడు, జొన్నతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలను ప్రతి డీలర్ ముందస్తుగా సమకూర్చుకోవాలని సూచించారు. విత్తనాల కోసం రైతులు ఇబ్బందులు పడకుండా, సాగు సమయానికి సరిపడా నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. విత్తనాల విక్రయాల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఏడీఏ స్పష్టం చేశారు. రైతులకు ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని, నకిలీ విత్తనాలు, నాణ్యత లేని విత్తనాల విక్రయాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావివ్వకూడదని హెచ్చరించారు. రైతులకు విత్తనాల ఎంపిక, పంటల సాగు విషయంలో తగిన సూచనలు అందించాలని కోరారు. విత్తనాల కొరత ఏర్పడకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవడంతో పాటు రైతులకు అవసరమైన సమయంలో విత్తనాలు సరఫరా చేసేలా డీలర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, నీటి వినియోగం, విత్తనాల లభ్యతపై రైతులకు అవగాహన కల్పించడం అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారులు గౌతమి, నరేష్, అభిలాష్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన మంచినీరు అందించడమే బాలవికాస సంస్థ లక్ష్యం

- బాలవికాస వాటర్ ప్లాంట్ సిద్దిపేట జోన్ సమైక్య జోనల్ సమావేశం

- బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడెం లింగమూర్తి



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 4 : బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం సిద్దిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 55 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ సమావేశంలోజోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి లక్ష్మీనారాయణ సిద్దిరాములు ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్,డైరెక్టర్లు, సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ.1.43 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం



- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

- ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి స్థలం అందించిన దాతలకు ప్రత్యేక

తెలిపిన ఎమ్మెల్యే



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 4(విజన్ ఆంధ్ర) : మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో శఎ ఫైనాన్స్ నిధులు రూ. 1.43 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ నందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గ మాట్లాడుతూ.గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలు చిన్న చిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు పొందేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. పెద్దవంగర మండల కేంద్రంలో రూ. 1.43 కోట్లతో నిర్మించిన ఈ నూతన భవనం ద్వారా మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నూతన భవనంలో అవసరమైన వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం విలువైన స్థలాన్ని అందించిన దాతలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామాజిక ప్రయోజనం కోసం స్థలాన్ని అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉప సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తి స్థలదాతల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అవసరాల కోసం ముందుకొచ్చి సహకరించిన దాతల నిస్వార్థాన్ని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా ఉండాలని, ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రంగు మురళి, స్థానిక సర్పంచ్ ముద్దసాని పారిజాతం సురేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెహ్రూ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, డైరెక్టర్లు, పార్టీ మండల నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలు విన్న ఎస్పీ

- ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



బైంసా, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర): నిర్మల్ జిల్లా :ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ గురువారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.

ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కుటుంబ సమస్యలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. గతంలో వచ్చిన పెండింగ్ ఫిర్యాదులను కూడా త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ సూచించారు.

పత్రికా ప్రకటన ద్వారా అఫిడవిట్

ముధోల్, విజన్ ఆంధ్ర: నవంబర్ 04 నేను ఈశ్వర్ బాయి, భర్త పేరు గుండ్లే భోజరామ్, వయస్సు 65 సంవత్సరాలు, నివాసం చించాల గ్రామం, ముధోల్ మండలం, నిర్మల్ జిల్లా. నాకు బైంసా పట్టణంలోని రాహుల్ నగర్ కాలనీలో గల సర్వే నంబర్ 201, ఓపెన్ ప్లాట్ నంబర్ 47కు సంబంధించిన ఆస్తిని డాక్యుమెంట్ నంబర్ 1176/2020, తేదీ 22-02-2020 ద్వారా కొనుగోలు చేయడం జరిగింది. అయితే, సదరు ఆస్తికి సంబంధించిన లింక్ డాక్యుమెంట్‌ను ఇంటి పునరుద్ధరణ పనులు జరుగుతున్న సమయంలో పొరపాటున పోగొట్టుకున్నాను. ఆస్తిపై ఎలాంటి బ్యాంకు రుణాలు గానీ, ఇతర ఆర్థిక సంస్థల నుంచి ఎలాంటి అప్పులు గానీ తీసుకోలేదు. ప్రస్తుతం బ్యాంకు రుణం పొందే నిమిత్తం ఈ విషయాన్ని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ, పై వివరాలన్నీ నా తెలిసినంతవరకు నిజమని మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను. ఈ ఆస్తికి సంబంధించి ఎవరికైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తగిన ఆధారాలతో సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

ఈశ్వర్ బాయి
భర్త: గుండ్లే భోజరామ్
వయస్సు: 65 సంవత్సరాలు
నివాసం: చించాల గ్రామం, ముధోల్ మండలం, నిర్మల్ జిల్లా.

కేజీబీవీలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య



నస్పూర్ (మంచిర్యాల), నవంబర్ 4 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య ఆదేశించారు. నస్పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని (ఖ+దీఎ) ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతితో పాటు తరగతి గదులు, హాస్టల్ గదులు, వంటశాల, తాగునీటి వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి రికార్డులను తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన స్థాయిలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...సివిల్ పనుల్లో జాప్యం లేకుండా నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులను ఆదేశించారు, ప్రతి విద్యార్థి అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేలా ఉపాధ్యాయులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. హాస్టల్, వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పైపులైన్ల లీకేజీలను వెంటనే అరికట్టి తాగునీటి వృథా జరగకుండా చూడాలని స్పష్టం చేశారు. విద్యార్థుల వివరాల నమోదు, ఎఫ్ ఆర్ ఎన్ (ఖీ=ూ) హాజరు ప్రక్రియను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల భవనం బయట విద్యుత్ దీపాల కొరత ఉన్న విషయాన్ని గమనించిన ఆయన, వెంటనే మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో మాట్లాడి సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడబ్ల్యూఐడీసీ (జుఔ×ణజ) ఏఈ బషీర్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి



సిర్గాపూర్ విజన్ ఆంధ్ర నవంబర్ 4: మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు.సిర్గాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించారు.గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలపై నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు.

అనంతరం ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జి. అండాలమ్మ, మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ హేమంత్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, మండల ప్రజాప్రతినిధులు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో గ్రామాల్లో కరువు యాత్ర

- కరువు బాధిత రైతులకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం చెల్లించాలి

- మంద పవన్,సీపీఐ జిల్లా కార్యదర్శి,సిద్దిపేట



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 4 : భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కరువు యాత్రలో భాగంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని పోట్లపల్లి, నాగారం,మహ్మదాపూర్ గ్రామాల్లో కరువు పరిస్థితుల కారణంగా దెబ్బతిన్న పత్తి,వరి పంటలను సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పార్టీ నాయకులు, కార్యకర్తల బృందంతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, సాగు ఖర్చులు, దిగుబడులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం మంద పవన్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సరైన వర్షాలు లేక,వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులు ఆశించిన దిగుబడులు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు సాగు ఖర్చులు పెరిగిపోవడం, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని అన్నారు.ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, కరువు కారణంగా నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వ్యవసాయ రుణాల విషయంలో కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆయా మండలాలను తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు కరువు సహాయక చర్యలు, ప్రభుత్వ పరిహారాలు అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ స్వాగతిస్తోందన్నారు. మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. రైతుల పక్షాన సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని,రైతులకు న్యాయం జరిగే వరకు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని మంద పవన్ స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమ్ముల భాస్కర్,యెదల వనేశ్, జేరిపోతుల జనార్ధన్, శివలింగు కృష్ణ, మాడిశెట్టి శ్రీధర్,కొయ్యడ కొమురయ్య, ఇలేని సంజీవ రెడ్డి,పిట్టల బాలయ్య కాల్వల ఎల్లయ్య ,బైరి శ్రీనివాస్,మాచర్ల శ్రీనివాస్ మోటం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దమల్లారెడ్డి వరి కానుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సహకార అధికారి రామ్మోహన్



భిక్కనూర్, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర): భిక్కనూర్ మండలం పెద్దమల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియను రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మ్యూచర్ వచ్చిన ధాన్యాన్ని జల్లెడ పట్టి నాణ్యత ప్రమాణాలను పరిశీలించిన అనంతరమే గోదాములకు తరలించాలని సిబ్బందికి సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి నర్సింలు, సొసైటీ చైర్మన్ బాలగౌని రాజాగౌడ్, సంఘ డైరెక్టర్లు సూరం కిష్టయ్య, చల్మెడ బాబు, నట్ట లింగం, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహి హోమ్ డెకర్స్ ప్రారంభం..

మహేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన నాతరి స్వామి..



బెల్లంపల్లి నవంబర్ 4 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి పట్టణంలోని రోడ్ నంబర్ 4, డబ్బుసెట్ లైన్‌లో మహి హోమ్ డెకర్స్ నూతన షాప్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి హాజరయ్యారు. షాప్ యజమానులు మంతెన మహేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రామ్‌మూర్తి, ఇప్ప కుమార్‌తో కాంగ్రెస్ నాయకులు పిక లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

అధికారంలోకి రాకముందు అనేక హామీలు ఇచ్చి తండాలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- తండాలలో అనేక రోడ్లు గత ప్రభుత్వ హాయంలోనే మంజూరయ్యాయి

- అక్కన్నపేట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు రాజు నాయక్



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 4 : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గుగులోతు రాజు నాయక్ ఎన్నికైన సందర్భంగా బుధవారం రోజున హాథిరాం అంబానాయక్ తండా, శ్రీరామ్ తండా, సేవాలాల్ మహారాజ్ తండా, చౌటకుంట తండాలలో పర్యటించారు.ఈ సందర్భంగా రాజు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డి తండాలను పూర్తిగా విస్మరించారని ధ్వజమెత్తారు.అక్కన్నపేట మండలం పరిధిలో కెసిఆర్ ప్రభుత్వంలోనే ఆనాటి గిరిజన సంక్షేమ శాఖ మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన సబ్ ప్లాన్ కింద అన్ని తండాలకు లింకు రోడ్లను మంజూరు చేశారన్నారు.కానీ ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ మండలంలోని అన్ని గ్రామాల తండాలకు లింకు రోడ్లు మేమే తెచ్చామని చెబుతూ అబద్దపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు గిరిజనులకు అనేక హామీలు ఇచ్చినారని,గిరిజన కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ,అలాగే గిరిజనులకు గిరిజన బందు కింద 12 లక్షల రూపాయలు ఇస్తానని,గిరిజన గ్రామపంచాయతీ తండాలను రెవెన్యూ గ్రామలుగా గుర్తిస్తామని, అనేక హామీలు ఇచ్చి గిరిజన ప్రజలను మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు గిరిజనులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. పేదలకు ఇండ్లు కూడా మంజూరు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఇరుగు రమేష్,భూక్యా వీరన్న నాయక్, భూక్య రాజు నాయక్,బానోతు భాస్కర్ నాయక్, బానోతు తిరుపతి నాయక్,లునవత్ జుమ్లా,బీమా,శ్రీరామ్ తండా బానోతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ కళా వైభవాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతదే..



నిజామాబాద్ నవంబర్04:(విజన్ ఆంధ్ర) : తెలంగాణ కళా వైభవాన్ని కాపాడాల్సిన బాధ్యత యువతదేనని నగర మేయర్? ఉమారాణి పేర్కొన్నారు. నగరం లోని న్యూ అంబేద్కర్? భవన్?లో జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సాంస్కృతిక ఉత్సవాలు 2026-27లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ ఉమారాణి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, తెలంగాణ కళా వైభవాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉందన్నారు. సంస్కృతీ సంప్రదాయాలే సమాజానికి మూలస్తంభాలని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న యువతీయువకుల సృజనాత్మక ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చక్కటి వేదికగా ఉపయోగపడతాయని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబర్చిన కళాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో నిజామాబాద్ జిల్లా ఖ్యాతిని చాటిచెప్పాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి కౌలుత్ ఆర్తీ చౌహాన్ నృత్య ప్రదర్శనలో అద్భుతంగా నృత్యాన్ని ప్రదర్శించి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె ప్రతిభకు మెచ్చిన ప్రముఖులు ఆర్తీ చౌహాన్ ను ఘనంగా సత్కరించారు. కుమారి చౌహాన్ కి మెమొ శీటో బహూకరించారు.

అన్యాయంపై అక్షర సమరం..

- 'తొలి అక్షరం' సరికొత్త సమరభేరి

-తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు

-ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ ప్రశంసలు

-తొలి అక్షరం దినపత్రిక ముద్రణా సందర్భంగా కేక్ కటింగ్ హాజరైన తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు



మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 4(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ డివిజన్ సమాజం లోని అన్యాయాలను నిలదీస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే పరమావధిగా తొలి అక్షరం దినపత్రిక నిరంతరం శ్రమిస్తుంది అని తొలి అక్షరం దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు అన్నారు.నిజాయితీకి నిలువెత్తు రూపంగా పాఠకుల ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక ముద్రణా రూపంలో (ప్రింటింగ్ పేపర్) పాఠకుల ముంగిట్లోకి వస్తున్న శుభసందర్భంగా తొర్రూరు డివిజన్ పరిధిలో బుధవారం పండగ వాతావరణం నెలకొంది. తొర్రూరు డివిజన్ వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో

తొలి అక్షరం దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు సమక్షంలో కేక్ కట్ చేసి జర్నలిస్ట్ సోదరులకు, పత్రిక సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎడిటర్ పస్తం సైదులు మాట్లాడుతూ.. సమాజంలో మరుగున పడుతున్న నిజాలను నిర్భయంగా వెలికితీస్తూ తొలి అక్షరం జర్నలిస్టులు చేస్తున్న అహర్నిశల శ్రమే తొలి అక్షరం స్వల్ప కాలంలోనే ప్రతి ఇంటికీ చేరడానికి కారణమైందని కొనియాడారు.అధికార యంత్రాంగాన్ని ప్రశ్నిస్తూ, బాధితుల వైపు నిలబడటమే పాత్రికేయ ధర్మం అని పేర్కొన్నారు.జర్నలిజం విలువలను కాపాడుతూ, ఎక్కడా రాజీ పడకుండా నిష్పక్షపాత వార్తలతో పత్రికను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు తొలి అక్షరం జర్నలిస్టులు ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు.

మీడియా రంగంలో సరికొత్త అధ్యాయం: దూలం శ్రీనివాస్ గౌడ్

అక్షరాన్ని సత్యాయుధంగా మలచి, ప్రజా పక్షాన సమరం చేస్తున్న తొలి అక్షరం నేడు ప్రింటింగ్ రూపంలో పాఠకుల చేతుల్లోకి రావడం ఎంతో గర్వకారణం అని ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులు దూలం శ్రీనివాస్ గౌడ్ కొనియాడారు.ఎడిటర్ పస్తం సైదులు సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో వర్కింగ్ జర్నలిస్టుల ఐక్యతతో తొలి అక్షరం దినపత్రిక ప్రతి ఇంటా నిలిచి మీడియా రంగంలో ఒక సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుందని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో తొర్రూరు డివిజన్ వర్కింగ్ జర్నలిస్టులు, నన్నపునేని నారాయణ రాజు, పులి సతీష్, తాటికొండ సదాశివరావు, ఇమ్మడి రాంబాబు, లకావత్ యాదగిరి, జిలుకర రాజు, కొండెం అశోక్ రెడ్డి, ఎడ్ల మహేష్, ఎనగందుల సంతోష్, మియాపురం రమాకాంత్, పంజాల శ్రీకాంత్, ఆంజనేయులు, కొమ్మనబోయిన యాకన్న, చౌడవరపు రాము, దేవేందర్, బందు మహేందర్, సిరికొండ విక్రమ్ కుమార్, తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో ప్రతినిధి పస్తం సాంబతో పాటు పత్రిక ప్రతినిధులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

కామోల్‌లో రూ.50 లక్షలతో కళ్యాణ మండపం నిర్మాణానికి సాంకేతిక అనుమతులు

- గ్రామస్తులకు ప్లానింగ్, లైన్ ఎస్టిమేట్, టెక్నికల్ అప్రూవల్ కాపీల అందజేత

- ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



ముధోల్, నవంబర్ 04:విజన్ ఆంధ్ర : ముధోల్: మండలంలోని కామోల్ గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి సంబంధించి రూ.50 లక్షల వ్యయంతో కళ్యాణ మండపం నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్, లైన్ ఎస్టిమేట్, సాంకేతిక అనుమతి (టెక్నికల్ అప్రూవల్) పత్రాల కాపీలను ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి గ్రామస్తులకు అందజేశారు.

ఈ సందర్భంగా కళ్యాణ మండపం నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, దేవాదాయ శాఖ కమిషనర్‌కు మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అనుమతులతో కళ్యాణ మండపం నిర్మాణానికి మార్గం సుగమమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, సర్పంచ్ చిన్నయ్య, మాజీ సర్పంచులు దత్తారెడ్డి, నర్సారెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రతాప్ సింగ్, ఆలయ కమిటీ సభ్యుడు బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జటాశంకర్ ఆలయాన్ని సందర్శించిన 7వ తరగతి విద్యార్థులు

ముధోల్, నవంబర్ 04: విజన్ ఆంధ్ర: సాంఘిక శాస్త్ర పాఠ్యాంశంలో భాగంగా నిర్వహించిన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 7వ తరగతి విద్యార్థులు ముధోల్‌లోని ప్రసిద్ధ జటాశంకర్ ఆలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఆలయ నిర్మాణ శైలి, వాస్తుశిల్ప విశేషాలు, ప్రాచీన విగ్రహాలను ఆసక్తిగా పరిశీలించారు. ఆలయ చరిత్ర, ప్రత్యేకతలు, పురాతన విగ్రహాల ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

అనంతరం విద్యార్థులందరూ ఆలయ ప్రాంగణంలో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పాఠ్యపుస్తకాల్లో నేర్చుకున్న అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థులకు చక్కటి విద్యా అనుభవం లభించింది. ఈ పర్యటన విద్యార్థుల్లో చారిత్రక కట్టడాలపై అవగాహన, ఆసక్తిని పెంపొందించింది.



ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలి

నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి.. కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. బుధవారం భీమిని మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నూతనంగా నిర్మిస్తున్న అదనపు తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల నిర్వహణలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు.

అనంతరం మల్లిడి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి పురోగతిని సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలు, బోధనా తీరును పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.



గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు అవసరమైన వసతులు కల్పించేలా నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో భీమిని మండల తహసిల్దార్ బి కర్ణదాస్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పాటల ద్వారా ఎల్‌నినో ప్రభావాలపై ప్రజలకు అవగాహన

కాటారం డివిజన్ ప్రతినిధి, నవంబర్ 4 (విజన్ ఆంధ్ర): ఎల్‌నినో ప్రభావాలతో ఏర్పడే వాతావరణ మార్పులు, ఎండల తీవ్రత, వ్యవసాయ రంగంపై పడే ప్రభావాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు, ఆటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా డీపీఆర్ఓ శ్రీనివాస్ ఆదేశాల మేరకు బుధవారం కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు జానపద గీతాల ద్వారా ఎల్‌నినో కారణంగా సంభవించే వాతావరణ మార్పులు, అధిక ఉష్ణోగ్రతలు, ఎండల తీవ్రత, పంటలపై వాటి ప్రభావాలను వివరించారు. రైతులు సాగునీటి లభ్యతను బట్టి మాత్రమే వరి సాగు చేపట్టాలని, నీటి వసతి లేని ప్రాంతాల్లో పెసలు, శనగలు, కందులు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని కోరారు. అలాగే ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, తగినంత నీరు తాగుతూ



వడదెబ్బ నుంచి రక్షణ పొందాలని సూచించారు. విద్యుత్తును అవసరమైన మేరకే వినియోగిస్తూ పొదుపు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పాటల ద్వారా సందేశాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కమ్మల ప్రవీణ్ కుమార్, పులి రాధిక, కాస స్వాతి, ఆత్మకూరి మహేందర్, ఓనపాకల కుమార్, చిలుముల మధుబాబు, గడ్డం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యాసంస్థలు, వైద్య సేవలపై తనిఖీ

- విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి నవంబర్ 4 విజన్ ఆంధ్ర : ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం కన్నెపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవల నిర్వహణను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణ పనులు, పూర్తయిన భోజనశాలను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, వంటశాల నిర్వహణతో పాటు ఇతర సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

అనంతరం రైతు వేదికలో ఉపాధి హామీ పథకం కింద నిర్వహిస్తున్న వీబీజీ రామ్‌జీ శిక్షణ కార్యక్రమానికి హాజరై సిబ్బందికి అందిస్తున్న శిక్షణ, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించారు.



శిక్షణ కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

పాపన్నపేట, నవంబర్ 04:(విజన్ ఆంధ్ర) : రక్తదానం చేసి మరికొందరికి ప్రాణం పోసి బ్రతికించి జీవితాలను ఇవ్వండి అని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నీల శ్యామ్ జి అన్నారు. అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణం కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన కోఠారి బ్రదర్స్ ను కరసేవ కోసం ప్రాణాలర్పించిన కర సేవకులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధనాల కోసం హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అలాగే దధీచి మహర్షి దుస్తుల శిక్షణ కోసం తన యొక్క వెన్నుపూసను త్యాగం చేశారని ఆ మహానీయుడి స్మరిస్తూ నా దేశం నా ధర్మం నా రక్తం అనే భజరంగ్దళ్ సేవా విభాగం రక్తదానం చేశారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆస్పత్రిలో బుధవారం జిల్లా విహెచ్పి బజరంగ్దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన సందర్భంలో నీలా శ్యామ్ జి మాట్లాడారు. మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ బ్లడ్ రికవరీ సెంటర్ నిర్వాహకులు కృష్ణ దాతల నుండి



బ్లడ్ రికవరీ చేశారు. ప్రతిరోజు ఎన్నో యాక్సిడెంట్లు జరిగే ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి దాతల రక్తంతో క్షతగాత్రులను రక్షించుటకు రక్తం ఉపయోగపడుతుందని విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు ఏనుగుల ప్రతాప్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఒక్కొక్క రక్తదాన దాత నుండి ఒక్క యూనిట్ రక్తం మాత్రమే తీసుకున్నారు. ఒక యూనిట్ లో 350 మిల్లి లీటర్ల రక్తం ఉంటుందని కృష్ణ అన్నారు. స్వచ్ఛందంగా రక్తదాన శిబిరం కు వచ్చి రక్తం ఇచ్చిన వారి రక్తమును మాత్రమే సేకరిస్తున్నామని ప్రతాప్ తెలిపారు. పూర్తి ఆరోగ్యంగా ఉండి, దీర్ఘకాలిక జబ్బులు లేని వారి నుండి మాత్రమే రక్తం సేకరిస్తున్నారు. అని మెదక్ జిల్లా విద్యార్థి బజరంగ్దళ్ ప్రముఖ్ బోలకృష్ణ తెలిపారు. పాపన్నపేటలో రక్తదాన శిబిరం ఉదయం 11: 30 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు వెంకటేశ్వర ఆస్పత్రిలో నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో విశ్వహిందూ పరిషత్ పాపన్నపేట మండల ఉపాధ్యక్షులు కర్రెల వెంకటేశం, పాపన్నపేట మండల గోరక్ష ప్రముఖ్ యూసుఫ్ పేట దుర్గాప్రసాద్, బేకరీ కుమార్, సంగెం మచ్చేందర్, గాలెం శివలింగం, జేజాల నవీన్ కుమార్, యూసుఫ్ పేట దుర్గాప్రసాద్, మంగలి సతీష్, పల్లె సాయి, జిన్న గోపాల్, కర్రెల వెంకటేశం, ఎండి ఆజి తదితరులు పాల్గొన్నారు. అనంతరం బ్లడ్ ఇచ్చిన వారికి సర్టిఫికెట్ అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ దేవునిగూడ గ్రామ కమిటీ ఎన్నిక

జన్నారం, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర) : కాంగ్రెస్ పార్టీ దేవునిగూడ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎ న్నుకున్నారు. బుధవారం రోజున ఖానాపూర్ ని యోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ ఆదేశాల మేర కు జన్నారం మండలంలోని దేవునిగూడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీరా నందు నాయక్ సమక్షంలో పార్టీ గ్రామ కమిటిని ఎన్నుకు న్నారు. గౌరవ అధ్యక్షులుగా సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, అధ్యక్షులుగా కొంతం సతయ్య ,ఉపాధ్యక్షు లుగా నాంపల్లి రాజమల్లు, ఎంబడి మొగిలి, ప్రధా న కార్యదర్శిగా నర్సిగోజు శ్రీనివాస్, కార్యదర్శులు గా కూసునపెల్లి శాంతయ్య, సిదర్ల శ్రీనివాస్, మర్రి పెల్లి తిరుపతిలు, ప్రచార కార్యదర్శులుగా వొద్నాల మల్లేష్, మర్రిపెల్లి చిన్న తిరుపతిలు, సోషల్ మీడి యాగా గుమ్ముల తిరుపతి, కూనరాపు వెంకటేష్

సలహాదారులుగా రమటెంకి రాజేష్ , గూడ శంకర య్య ,రాగాల హనుమంతు, గొర్రె కొమురయ్య,సిరి పురం లింగయ్య,గడికోప్పుల రవీందర్ లను ఎన్ను కున్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకుడు మచ్చ శంకరయ్య, మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేష్ , ఎగ్జిక్యూటివ్ నెంబర్ మరిపెల్లి చంద్రయ్య గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ బుగులో నిజాతర ఏర్పట్ల పనులు ప్రారంభం..

ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి..

రేగొండ,నవంబర్4(విజన్ ఆంధ్ర):భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు ఎత్తైన కొండపై జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర పనుల ఏర్పాట్లు చేపట్టారు.ఎత్తయిన కొండలపై ప్రతి యేట కార్తీక మాసంలో జరిగే జాతరకు భక్తులు రెండవ తిరుపతిగా భావించి అధిక సంఖ్యలో దర్శనం కోసం తరలిరానున్న నేపథ్యంలో జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్ బుధవారం ఎమ్మెల్యే గండ్ర ఆదేశం మేరకు జాతర పనులు ప్రారంభించారు. మెయిన్ రోడ్డు ఆర్చి గేటు నుండి తిరుమలగిరి వరకు రోడ్డు కిరువైపులా జంగిల్ కటింగ్ తో పాటు భక్తులకు ఆటంకాలు లేకుండా వెళ్లేందుకు రవాణా సౌకర్యం కోసం ఏర్పాట్లు చేపట్టారు. ప్రతిఏటా తిరుమలగిరి గుట్టల్లో జరిగే శ్రీ బొగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఈనెల 23 నుండి 27 వరకు అంగరంగ వైభవంగా లక్షలాది మంది భక్తుల కోలహాలాల మధ్య జరగనున్నాయి. జాతర విజయవంతం కోసం జాతర కమిటీ చైర్మన్ గంగుల రమణారెడ్డి బుధవారం రేగొండ మెయిన్ రోడ్ ఆర్చి నుండి తిరుమలగిరి వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు,ముళ్ళ పొదలు తదితర వాటిని డోజర్ జెసిబి లతో దగ్గరుండి మరి రోడ్డు కిరువైపులా చెట్లను తొలగించి భక్తులకు సౌకర్యంగా దారి కనపడేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి మాట్లాడుతూ..భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడంతో పైకి రైలింగ్, భక్తులు



ఎండ తాకకుండా కింది నుండి పైకి తడకలు వేయడం జరుగుతుందని, అలాగే కోనేరులో మరమత్తు చేయడం జరిగిందని భక్తులు కోనేరులో స్నానాలు చేసేందుకు మంచి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, అలాగే జాతరలో బండ్లు తిరిగేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విశాలంగా స్థలాన్ని కేటాయించినట్లు జాతర నుండి పాండవుల గుట్టల వరకు రోడ్డు నిర్మాణం చేసినట్లు వచ్చే భక్తులకు పాండవుల గుట్టలు కూడా ప్రత్యేక దర్శనం కానున్నాయని, అలాగే జాతరకు వచ్చే భక్తులకు కొత్తపల్లి నుండి జాతర వరకు, కోణారావుపేట నుండి జాతర వరకు,జగ్గయ్యపేట నుండి జాతర వరకు,తిరుమలగిరి నుండి రోడ్ల సదుపాయం స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేయనున్నట్లు బుగులోని జాతర కమిటీ చైర్మన్ గంగుల రమణారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్ తెలిపారు.

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆలయాల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

- నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధిపై మంత్రి పొన్నం సమీక్ష

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర నవంబర్ 4 : ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాల అభివృద్ధిపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సచివాలయంలో దేవాదాయ శాఖ రాష్ట్ర స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయం, హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం,పొట్లపల్లిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాల అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన నిర్మాణ పనులు, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు.

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 3.80 కోట్లు, హుస్నాబాద్ శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ



అభివృద్ధికి రూ. 80 లక్షలు,పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1. 50 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మంజూరైన నిధులతో చేపట్టాల్సిన పనులపై సమీక్షించారు.ఆలయాల నిర్మాణాలు భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ స్థపతి,ఇతర అధికారులు, పండితులు, నిపుణులతో ఆలయాల నిర్మాణ ప్రణాళికలు, అభివృద్ధి పనులపై చర్చించారు. నియోజకవర్గంలోని ప్రధాన ఆలయాలను అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో దేవాదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, దేవాదాయ శాఖ స్థపతి శ్రీవల్లి నాయగం, దేవాదాయ శాఖ డీఈ ఓం ప్రకాష్, ఈవో కిషన్ రావు , పండితులు వినయ్ శర్మ, సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

గోశాల అభివృద్ధికి, సాం ప్రదాయ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

గోపాల గోవర్ధన గోశాల నూతన కమిటీ ఎన్నిక గోమాత ను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లే

మహబూబాబాద్ బ్యూరో నవంబర్ 4(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ టౌన్ లో ఉన్న ఏకైక గోశాల శ్రీ గోపాల గోవర్ధన గోశాల నూతన కమిటీని బుధవారం గౌరవ అధ్యక్షులు డా॥ కుందూరు రాజేందర్ రెడ్డి అన్నారు గోశాలలో జరిగిన సమావేశంలో 2026- 28 రెండు సంవత్సరాల పదవీ కాలానికి నూతన కమిటీని ప్రకటించారు నూతన .అధ్యక్షులు: తమ్మెర లక్ష్మినర్సింహారావు,కార్యనిర్వాహక అధ్యక్షులు కర్ర అశోక్ రెడ్డి ,ఉపాధ్యక్షులు:తమ్మెర విశ్వేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చలువాది ఉపేందర్ రావు, కోశాధికారిగా తాటికొండ



విజయబాబు లు మీడియా ఇన్చార్జిగా ఇమ్మడి రాంబాబు లు ఎన్నికైనట్లు కార్యాచరణ కమిటి డా॥ కొత్తా యాదగిరిరెడ్డి,తమ్మెర వీరభద్రరావు,డా॥ కొత్తా యాదగిరిరెడ్డి,,అనుమాండ్ల మోహన్రెడ్డి ,వంగపెల్లి రాజలింగం,ప్రొద్దుటూరి గౌరిశంకర్ ,చలువాది సత్యనారాయణ,పెరుమాండ్ల చక్రపాణి, లు తెలిపారు . నూతనంగా ఎన్నికైన కమిటీని డాక్టర్ రాజేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల క్రితం తొర్రూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన గోశాలను దాతల సభ్యుల గో భక్తుల గో సేవకుల సహకారంతో ఎంతో అభివృద్ధి పరుస్తున్నామని గోవులకు అవసరమైన దానాలు నీడను కల్పించడానికి ఏర్పాటు చేసుకొని గోసునరక్షణకు పాటుపడుతున్నామని గోమాత సర్వదేవతల స్వరూపమని గోమాతను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లేనని అన్నారు పట్టణం తో పాటు మండలంలోని సుదూర ప్రాంతాల్లో ఉన్న గోభక్తులు ఎంతోమంది ఆర్థిక ఆర్థిక సహకారాన్ని అందిస్తూ గోమాతల ఆశీస్సులను పొందుతున్నారని ఈ నూతన కమిటీ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చేపట్టాలని అన్నారు గోషాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ శక్తి కొలది సేవ ఆర్థిక వనరులు సమకూర్చి గోమాత ఆశీస్సులు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కమిటీ బాధ్యులు ప్రతాపని వెంకటేశ్వర్లు చీదర వీరన్న,చకిలేల మణిరాజ్ ,మచ్చ సురేష్ ,వజినేపల్లి రమేష్,నాళ్ళ కృష్ణమూర్తి,బోనగిరి శంకర్,మాశెట్టి రమేష్,స్థల దాత జబ్బర్ సింగ్ సభ్యులు పాల్గొన్నారు

సల్పల వాగులో దండారి ఉత్సవాల సందడి

బెల్లంపల్లి నవంబర్ 4 విజన్ ఆంధ్ర): కాసిపేట మండలం దేవాపూర్ సల్పల వాగు ప్రాంతంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన దండారి దర్బార్ ఉత్సవాల్లో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీ గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్‌రావు పాల్గొన్నారు. ఆదివాసీ సోదరులతో కలిసి సంప్రదాయ వేడుకల్లో భాగస్వాములై వారి సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాల్లో గిరిజనులు సంప్రదాయ నృత్యాలు, కళారూపాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కాసిపేట మండల అధ్యక్షుడు రమణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆదివాసీ సంఘాల నాయకులు , ఆదివాసిలు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి సర్కిల్‌లో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం?

- నాయకుల అండదండలతో యథేచ్ఛగా నిర్మాణాలు..!
- చూస్తూ ఊరుకుంటున్నారా అధికారులు అంటూ స్థానికుల ఆగ్రహం



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 05: కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న కొన్ని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.

కొంతమంది నాయకుల అండదండలు ఉండటంతో కొందరు వ్యక్తులు యథేచ్ఛగా నిర్మాణాలను కొనసాగిస్తూ పూర్తి చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారం ఉన్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు కూకట్‌పల్లి సర్కిల్‌లో అధికారులు ఉన్నారా? లేదా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రైతుల ధాన్యం కొనుగోళ్లలో జాప్యం సహించేది లేదు

- రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి
- బోనస్ బకాయిలను వెంటనే చెల్లించాలి
- కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి
- అధికారులకు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సూచన



సదాశివపేట :విజన్ ఆంధ్ర : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అధికారులకు సూచించారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.

సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతు వేదికలో నందికంది పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులందరికీ సమాన ప్రాధాన్యత కల్పించాలని, దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా రైతుల నుంచే ధాన్యం సేకరించాలని సూచించారు. ప్రతి క్వింటాల్ సన్న ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్‌ను తప్పనిసరిగా అందించాలని, గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న బోనస్ బకాయిలను సైతం వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కోతలు, పంట రుణాలు, ఎరువుల కొరత వంటి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచడంతో పాటు ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

రైతు బాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటాయని పేర్కొన్న ఎమ్మెల్యే గారు ... రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, ప్రభుత్వ ప్రోత్సాహకాలు సకాలంలో అందేలా చూడాలని అన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోళ్ల ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాముగోపాల్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, సర్పంచ్ అశోక్ గౌడ్, రాజు, మనీష్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



రూ.1.43 కోట్లతో నిర్మించిన నూతన ప్రాథమిక

ఆరోగ్య కేంద్ర భవనం ప్రారంభం..

- గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..

మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో 15 ఫైనాన్స్ నిధులు రూ. 1.43 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, రిబ్బన్ కట్ చేసి నూతన భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో

పెద్దవంగర మండల కేంద్రంలో రూ. 1.43 కోట్లతో నిర్మించిన ఈ నూతన భవనం ద్వారా మండల పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. నూతన భవనంలో అవసరమైన వైద్య సదుపాయాలను సమర్థవంతంగా వినియోగించుకుంటూ వైద్యులు, సిబ్బంది ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం కోసం విలువైన స్థలాన్ని అందించిన దాతలకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని సామాజిక ప్రయోజనం కోసం స్థలాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని, స్థలదాతల సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు.

కడెం నీటిని విడుదల చేయాలని రోడ్డెక్కిన అన్నదాతలు

- ప్రధాన రహదారిపై భారీగా నిలిచిన వాహనాలు

- కడెం నీటిని నిలిపివేయడంపై రైతన్నల ఆగ్రహం



జన్నారం, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర) : కడెం నీటిని విడుదల చేయాలని అన్నదాతలు రోడ్డెక్కా రు. పంట పొలాలకు చివరి ఆయకట్టు వరకు కడెం ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయాలని జన్నా రం మండలంలోని చింతగూడ గ్రామ రైతులు బుధ వారంరోజున గ్రామ సమీపంలోని ప్రధాన రహదా రిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భం గా మాజీ వైస్ ఎంపిపి సూతరి వినయ్ మాట్లాడు తూ పంట పొట్టదశకు వచ్చిన సమయంలో నీటిని నిలిపివేయడం సమంజసం కాదన్నారు. చివరి స మయంలో నీటిని నిలిపి వేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని పంటను నమ్ముకొని వున్న రైతు ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఆవేదన వ్య క్తం చేశారు. వెంటనే కడెం నీటిని విడుదల చేసి రైతన్నలను ఆదుకోవాలని ఆయన అధికారులను కోరారు. రాస్తారోకో మూలంగా ప్రధాన రహదారిపై సుమారు గంట సేపు ఇరువైపులా ఎక్కడి వాహనా లు అక్కడే నిలిచిపోయాయి. విషయం తెలుసుకు న్న స్థానిక ఎస్ఐ ఉదయ్ కిరణ్ సంఘటన స్థలా నికి చేరుకొని రైతులను సముదాయించి రోడ్డును ఖాళీ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు లు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌ను కరువు మండలంగా ప్రకటించాలి

- ప్రతి రైతు కుటుంబానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలి



దౌల్తాబాద్,నవంబర్ 4(విజన్ ఆంధ్ర): ఎల్నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న మార్పులు, వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దౌల్తాబాద్ మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని బీజేపీ సీనియర్ నాయకుడు దార సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతు కుటుంబాలను ఆదుకునేందుకు సాగు చేసిన ప్రతి రైతు కుటుంబానికి రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం కారణంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, వర్షాలపై అనిశ్చితి నెలకొనడంతో రైతులు పంటల సాగు విషయంలో ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. పెట్టుబడుల కోసం అప్పులు చేసి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రకృతి పరిస్థితులు మరింత భారంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నాయని, వ్యవసాయానికి పెట్టిన పెట్టుబడులు తిరిగి వస్తాయో లేదోనన్న ఆందోళన రైతుల్లో నెలకొందన్నారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగితే పంటల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పర్యటించి మండలంలోని గ్రామాల వారీగా పంటల సాగు పరిస్థితులు, వర్షపాతం, నీటి లభ్యత, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా సర్వే నిర్వహించాలని సూచించారు. రైతులను ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టడంతో పాటు దౌల్తాబాద్ మండలాన్ని కరువు మండలంగా గుర్తించి అవసరమైన సహాయక చర్యలు అమలు చేయాలని కోరారు. వ్యవసాయాన్ని నమ్ముకుని జీవిస్తున్న రైతు కుటుంబాలకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, నష్టపరిహారం విషయంలో జాప్యం చేయకుండా ప్రతి అర్హత కలిగిన రైతు కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించాలని దార సత్యనారాయణ డిమాండ్ చేశారు. .

బెల్లంపల్లి పాలిటెక్నిక్‌లో ఆటోక్యాడ్ శిక్షణ ముగింపు

- 43 మంది మైనింగ్ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం

బెల్లంపల్లి, నవంబర్ 4 విజన్ ఆంధ్ర) : పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, బెల్లంపల్లిలో నిర్వహించిన వారం రోజుల ఆటోక్యాడ్ శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. కళాశాల మైనింగ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ సహకారంతో అక్టోబర్ 29 నుంచి నవంబర్ 4 వరకు ఈ శిక్షణను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైనింగ్ ఇంజినీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న 43 మంది విద్యార్థులకు ఆటోక్యాడ్ సాఫ్ట్‌వేర్‌పై ప్రాయోగిక శిక్షణ అందించారు. మైన్ ప్లానింగ్, డిజైనింగ్, సర్వే డ్రాయింగ్స్ తదితర అంశాల్లో ఆటోక్యాడ్ వినియోగం, దాని ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.

ముగింపు కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్, ఈ,ఏ,ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్, బి జి,ఆర్ మైనింగ్‌అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ డైరెక్టర్ బాలకోటి రెడ్డి, ఎమ్, ఈ,ఏ,ఐ కార్యదర్శి ఎల్. కృష్ణ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. సింగరేణి మందమర్రి ఏరియా డీజీఎం వేముల మురళి హాజరయ్యారు.



ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, మారుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ఆటోక్యాడ్ వంటి సాఫ్ట్‌వేర్‌లపై ప్రాయోగిక పరిజ్ఞానం సాధించడం ద్వారా ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకోవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆటోక్యాడ్ శిక్షకుడు దినకర్ విద్యార్థులకు వివిధ సాంకేతిక అంశాలపై శిక్షణ అందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య సమన్వయం పెరిగితే విద్యార్థులకు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించవచ్చని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి సహకరించిన ఎమ్, ఈ,ఏ,ఐ , సింగరేణి సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు.

కార్యక్రమ సమన్వయకర్త బి. శ్రీనివాస్ శిక్షణ నివేదికను సమర్పించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన 43 మంది విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. అతిథులను కళాశాల తరఫున ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, మైనింగ్ విభాగ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



క్షయవ్యాధి నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి..

-జోష్ కార్యక్రమంపై ఎంపీడీవోసవితారెడ్డికి వివరించిన వైద్యాధికారి డాక్టర్, యేమిమా

భిక్కనూర్, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర): క్షయవ్యాధి (టీబీ) నివారణ నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జోష్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్, యేమిమా సూచించారు. ఈ మేరకు బుధవారం ఆమె ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి సవితా రెడ్డి, కార్యాలయానికి వెళ్లి ఎంపీడీవోను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ నూతన జోష్ కార్యక్రమం లక్ష్యాలు, క్షయవ్యాధి నివారణకు చేపట్టాల్సిన చర్యలు ప్రజల్లో వ్యాధిపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత గురించి ఎంపీడీవోకు వివరించారు. క్షయవ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించాలంటే కేవలం వైద్య ఆరోగ్య శాఖ మాత్రమే కాకుండా అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

'రీ సర్వేతో భూముల క్రమబద్ధీకరణ'

- అదనపు కలెక్టర్ రెవెన్యూ రాములు

రామకృష్ణాపూర్,నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : జిల్లాలో కొనసాగుతున్న రీ సర్వే పనులు, ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ,ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండలంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. రీ సర్వే ప్రక్రియలో నిర్దేశించిన పనులను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మందమర్రి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి,కార్యాలయ పనులపై సమీక్ష నిర్వహించారు. జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 76,59,58 క్రింద చేపడుతున్న భూముల క్రమబద్ధీకరణ పనుల పురోగతి,ఎస్ఐఆర్ ప్రక్రియని పరిశీలించి వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ భారతి దరఖాస్తులు,మీ-సేవ ద్వారా జారీ చేయవలసిన పెండింగ్ ధ్రువపత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ దరఖాస్తుదారులకు నిర్ణీత సమయంలోగా



జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సతీష్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సిరిపురం గ్రామంలో సేంద్రియ వ్యవసాయంపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

- రైతులకు చీడపీడల నివారణపై అవగాహన కల్పించేందుకు బీఆర్‌సీ కేంద్రం ఏర్పాటు అభినందనీయం

లింగాల గణపురం, నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) జనగాం జిల్లా లింగాల గణపురం మండలంలోని సిరిపురం గ్రామంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతుల అమలు, పామ్ పాండ్‌ల ఏర్పాటు, వ్యవసాయానికి అనుబంధంగా చేపడుతున్న కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ గారు ఈరోజు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులకు పంటలపై ఆశించే చీడపీడలను అరికట్టేందుకు, తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే సహజసిద్ధమైన నివారణ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన బీఆర్‌సీ (బయో రిసోర్స్ సెంటర్) కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అవసరమైన సేంద్రియ వ్యవసాయ వనరులు, ప్రకృతి ఆధారిత పంటల సంరక్షణ పద్ధతులను అందుబాటులో ఉంచుతున్న కేంద్రం నిర్వహణపై వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో కేంద్రాన్ని నిర్వహిస్తున్న గుండె ఐలయ్య, మర్ల హేమలత, బోడిగె మంజుల, శ్రీచైతన్య రైతు సేవాభివృద్ధి సహకార



సంఘం అధ్యక్షులు ఆకుల రవి, బర్ల గిరిబాబు, కాళ్లె గణేష్, మారి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అలాగే వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఏ, ఉద్యానవన శాఖ, పశువైద్య శాఖ అధికారులు పాల్గొని సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, రైతులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు.

ఆదివాసీ సంస్కృతి వైభవానికి దండారి ఉత్సవాలు అద్దం

- పూర్వీకుల సంప్రదాయాలను భావితరాలకు వారసత్వంగా అందించాలి

- ఎమ్మెల్యే పాయల్ శంకర్

న్యూ రాంపూర్ దండారి ఉత్సవాల్లో పాల్గొని ఆదివాసీలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్ రూరల్ నవంబర్ 4: ఆదివాసీల ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు దండారి ఉత్సవాలు ప్రతీకలుగా నిలుస్తున్నాయని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సాత్నాల మండలంలోని న్యూ రాంపూర్ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆదివాసీలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించిన గుస్సాడీ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దీపావళి పండుగకు ముందు ఆదివాసీలు తరతరాలుగా కొనసాగిస్తున్న దండారి ఉత్సవాలు మన పూర్వీకులు అందించిన అపురూపమైన సాంస్కృతిక సంపద



అని కొనియాడారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వెళ్లి సంప్రదాయ నృత్యాలు చేస్తూ, వరస్పరం ఆత్మీయతలు, ప్రేమానురాగాలు పంచుకోవడం ఈ ఉత్సవాల్లోని ప్రత్యేకత అని అన్నారు. కులమతాలకు అతీతంగా ఐకమత్యం, సోదరభావం, సంతోషాన్ని చాటిచెప్పే గొప్ప వేడుకలుగా దండారి ఉత్సవాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు.

ఆదివాసీల జీవన విధానం, సంప్రదాయ నృత్యాలు, పండుగలకు దేశవిదేశాల్లో విశేష గుర్తింపు ఉందని, వీటిపై పరిశోధనలు సైతం జరుగుతున్నాయని తెలిపారు. ఆధునిక కాలంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటున్నప్పటికీ, మన మూలాలను మరచిపోకుండా పూర్వీకులు అందించిన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.

మనిషి నిత్యజీవితంలోని కష్టాలు, బాధలను కొద్దిసేపు మరచి, అందరినీ ఆత్మీయులుగా భావిస్తూ ఆనందంగా గడపాలనే గొప్ప సందేశం దండారి ఉత్సవాల్లో అంతర్లీనంగా ఉందన్నారు. దండారి ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం ఏటా అందిస్తున్న రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని రూ. 15 వేలకు పెంచాలని ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తుచేశారు. ఆదివాసీల అభ్యున్నతి, సంక్షేమం కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.

ఆదివాసీ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ విద్య, అభివృద్ధిపై దృష్టి సారించాలని, అదే సమయంలో తమ మూలాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ దండారి ఉత్సవాలను మరింత వైభవంగా కొనసాగించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ఆదివాసీలంతా ఐకమత్యంతో ముందుకు సాగుతూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

M.B. జ్యోతి కి డాక్టరేట్ ప్రదానం



తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వీడీఓ విభాగంలో A WORK - LIFE BALANCE OF WOMEN IT PROFESSIONALS IN BENGALURU CITY అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి, నిర్వహించిన ౌఖ్ష.ణ. ఎఱఱఘ ఎశీషివలో ప్రతిభ కనబరిచిన శ్రీమతి వీ.దీ. జ్యోతికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ =. శివరామ్ ప్రసాద్, ప్రొఫెసర్ P. మోహన్ రెడ్డి, ప్రొఫెసర్ వీ. వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ణ.ఎ. రమణల సమక్షంలో ఆమెను డాక్టరేట్‌కు అర్హురాలిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ వీ.దీ. జ్యోతికి వారి భర్త చీర్ల కిరణ్, కుటుంబ సభ్యులు, అధ్యాపకులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేశారు.

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

-ఎస్సై దాసరి సుధాకర్..

రేగొండ,నవంబర్ 4 (విజన్ ఆంధ్ర):సైబర్ నేరాలు, ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రేగొండ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రజలకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సుధాకర్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు నకిలీ లింకులు, ఫేక్ కాల్స్, ఉద్యోగాల పేరుతో, పెట్టుబడులపై అధిక లాభాల ఆశ చూపుతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సాప్ లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరికీ ఓటీపీ, పిన్ నంబర్లు, బ్యాంకు ఖాతా వివరాలు వెల్లడించవద్దని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఆగండి. ఆలోచించండి.ధృవీకరించండి (పౌస్ ఒ థింక్ ఒ వెరిఫై)అనే సూత్రాన్ని పాటించాలని, ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని ంఱ సుధాకర్ సూచించారు. సైబర్ నేరాల నివారణ పోలీసులతో పాటు ప్రజలందరి బాధ్యత అని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, విద్యార్థులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రేగొండ పోలీసులు లింగమూర్తి, పృద్వి, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆదేశించారు.

బుధవారం నవాబ్‌పేట మండలంలోని పోమాల్, తిమ్మాయపల్లి గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి పారిశుధ్య పనులు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు.

ముందుగా పోమాల్ గ్రామంలో పారిశుధ్య పనులను పరిశీలించిన కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడి పారిశుధ్య నిర్వహణ తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో పారిశుధ్య పనులు సక్రమంగా జరగడం లేదని గ్రామస్థులు ఆమె దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. రెండో తరగతి గదిలో విద్యార్థులకు బోర్డుపై రాసిన తెలుగు అక్షరాలు, పదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థినికి బోర్డుపై రాసిన అక్షరాలు సరిగా కనిపించకపోవడాన్ని గుర్తించిన కలెక్టర్, వెంటనే కంటి పరీక్షలు నిర్వహించాలని, అవసరమైతే ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం ద్వారా పరీక్షలు చేయించాలని ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. పాఠశాలలోని అన్ని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. గ్రామంలో నీటి సరఫరా పైపులైన్‌లో లీకేజీని గుర్తించిన

నవాబు పేట మండలం పోమాల్, తిమ్మాయపల్లి గ్రామాల్లో ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.

కలెక్టర్, ఎల్‌నినో ప్రభావంతో భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉన్నందున ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ లీకేజీలను వెంటనే అరికట్టి నీటి వృథాను నివారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, లైట్లు అందుబాటులో లేకపోవడాన్ని గమనించి అవసరమైన మౌలిక వసతులను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపకేంద్రానికి వచ్చిన రోగులు, గర్భిణులతో మాట్లాడి వైద్య సేవలు, మందుల లభ్యత, టీకాల కార్యక్రమం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ ఉపకేంద్రం పరిధిలో ఐదు గ్రామాలు ఉన్నాయని సిబ్బంది వివరించగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, పోమాల్ గ్రామం గడ్డ కాలనీ లో మూడేళ్ల క్రితం నిర్మించిన అంగన్‌వాడీ భవనం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగంతో ఫోన్‌లో మాట్లాడి భవనం



ప్రారంభానికి నోచుకోకపోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చర్యలు వెంటనే చేపట్టి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

తదుపరి తిమ్మాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ పిల్లలు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను పరిశీలించారు. కేంద్రానికి హాజరవుతున్న పిల్లల సంఖ్య, గర్భిణుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు చిన్నారుల బరువును స్వయంగా పరిశీలించారు. కేంద్రంలో అందుబాటులో ఉన్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పప్పులు, ఆకుకూరలు, గుడ్లు తదితర పోషకాహార పదార్థాల సరఫరా నిలిచిపోయిందని సిబ్బంది తెలపడంతో సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కారణాలను తెలుసుకున్నారు. పోషకాహార సరఫరాలో అంతరాయం లేకుండా సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ పర్యటనలో గ్రామ సర్పంచ్ కవిత, ఉప సర్పంచ్ ఆంజనేయులు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, జి.పి.ఓ రమేష్, వార్డు సభ్యులు సుమలత, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

బంజారాల అభివృద్ధికి కృషి చేయాలని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వినతి : బుక్యా శివానాయక్

తిరుపతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను బంజారా సమాజ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్రంలోని బంజారా గిరిజనుల అభివృద్ధికి, ఆరాధ్య దైవం శ్రీ స్వామి బాలాజీ హథిరాం బావాజీ ఆలయ అభివృద్ధికి, మఠం ఆస్తుల పరిరక్షణతో పాటు పలు కీలక సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు శ్రీ స్వామి బాలాజీ హథిరాం బావాజీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బుక్యా శివా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బుక్యా శివ నాయక్ మాట్లాడుతూ బంజారా సమాజానికి ఆధ్యాత్మికంగా, చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యత కలిగిన తిరుపతిలోని శ్రీ స్వామి హథిరాం బావాజీ ఆలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. తిరుపతి విద్యుత్ నగర్, వేదాంతపురంలో నిర్మాణంలో ఉన్న శ్రీ స్వామి బాలాజీ హథిరాం బావాజీ ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే హథిరాం బావాజీ జీవసమాధి దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రత్యేక దినంగా ప్రకటించి, ఆ రోజున ప్రభుత్వ సెలవు ప్రకటించాలని కోరారు. రాజధాని ప్రాంతంలో బంజారా సమాజ భవన నిర్మాణం కోసం 20 ఎకరాల భూమిని కేటాయించాలని, రాష్ట్రంలోని బంజారా సమాజానికి తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా టీటీడీ బోర్డులో సభ్యత్వం



కల్పించడంతో పాటు పార్లమెంట్, శాసనసభల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని బంజారా తండాల్లో ఇప్పటికీ అనేక మౌలిక సదుపాయాల కొరత ఉందని శివ నాయక్ వివరించారు. ముఖ్యంగా అవికే నాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలో సుమారు 15 సంవత్సరాల క్రితం కూలిపోయిన బ్రిడ్జిని తిరిగి నిర్మించాలని కోరారు. అనేక తండాల్లో రహదారులు, రవాణా, మొబైల్ నెట్‌వర్క్, విద్య, వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రతి తండాకు మౌలిక సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తిరుమల పరిసర ప్రాంతాల్లో ఉన్న శ్రీ హథిరాం బావాజీ మఠానికి సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. బంజారా సమాజ ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తిరుమల పరిసర ప్రాంతంలో ప్రతిష్ఠించేందుకు అనుమతులు, అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ బంజారా సేవాదళ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రాథోడ్ మాట్లాడుతూ బంజారా జాతి సంస్కృతి, సంప్రదాయాలు కనుమరుగుకాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. బంజారా సమాజం తరుపున సమర్పించిన సమస్యలు, అభివృద్ధి ప్రతిపాదనలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవాదళ్ గౌరవ అధ్యక్షులు రామచంద్ర రాథోడ్, మార్కెట్ చైర్మన్ రఘురాం రాథోడ్, బంజారా సేవాదళ్ అధ్యక్షులు, అధ్యాపకులు అజయ్ నాయక్, జటావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సానుకూలంగా స్పందించిన గౌరవనీయులైన గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్‌కు బుక్యా శివ నాయక్ బంజారా సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



జడ్చర్ల మున్సిపాలిటీలో తాగునీటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లను పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

మహబూబ్‌నగర్ : జడ్చర్ల మున్సిపాలిటీలో ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయాలు ఏర్పడిన సమయంలో కొన్ని వార్డులకు తాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను, పైప్‌లైన్ లీకేజీల మరమ్మతు పనులను ఆయన మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు. అలాగే బోరుబావుల పునరుద్ధరణ, పాత తాగునీటి వనరులను తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చే పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి, పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయాలు ఏర్పడినప్పటికీ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నిరంతర నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రసాదాల విక్రయ హక్కులకు బహిరంగ వేలం

6న కన్నాల బుగ్గ రాజేశ్వరస్వామి ఆలయంలో నిర్వహణ

బెల్లంపల్లి నవంబర్ 4 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామంలో కొలువుదీరిన శ్రీ బుగ్గ రాజేశ్వరస్వామి దేవాలయంలో లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయ హక్కుల కోసం ఈ నెల 6న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో వేలంపాట జరుగుతుందని పేర్కొన్నారు. 2026 నవంబర్ 10 నుంచి 2027 మార్చి 31 వరకు లీజు కాలపరిమితి ఉంటుందని వెల్లడించారు. వేలంలో పాల్గొనేవారు రూ. 10 వేల డిపాజిట్‌తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంకు పాస్‌బుక్, సంతకం చేసిన రెండు బ్యాంకు చెక్కులు, రూ. 100 విలువైన బాండ్ పేపర్ సమర్పించాలని సూచించారు. అత్యధికంగా వేలం పాడిన వారు వెంటనే 50 శాతం సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు 9618307962, 9866583163 సంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ కార్యాలయాల డిజిటలైజేషన్‌పై ఉద్యోగులకు మూడు రోజుల శిక్షణ

మహబూబ్‌నగర్ : ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, ఉద్యోగుల పనితీరు సామర్థ్యం పెంపొందించడంతో పాటు పేపర్‌లెస్ పాలనను ప్రోత్సహించేందుకు ఉద్యోగులకు డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఎ. నిర్మల తెలిపారు.

ప్రభుత్వ కార్యాలయాల డిజిటలైజేషన్‌లో భాగంగా నవంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆమె ప్రారంభించారు. ఈ శిక్షణలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వHRMS,

E SANCTIONS WAMIS, ఐఎఫ్ఎంఐఎస్ తదితర డిజిటల్ మాడ్యూల్స్‌పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా డి.ఆర్.ఓ ఎ. నిర్మల మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ డిజిటల్ వ్యవస్థలోకి తీసుకువచ్చి పేపర్‌లెస్ కార్యాలయాలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఉద్యోగులందరికీ డిజిటల్ విధానాలపై శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. డిజిటల్ వ్యవస్థ ద్వారా ఉద్యోగుల పనితీరు సామర్థ్యం పెరగడంతో పాటు పరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం మెరుగుపడతాయని అన్నారు.

గతంలో కార్యాలయాల్లో ఒకరి నుంచి మరొకరికి ఫైళ్లను కాగితాల రూపంలో పంపించాల్సి వచ్చేదని, ప్రస్తుతం డిజిటల్ విధానం ద్వారా ఉద్యోగులు తమ స్థానాల్లోనే ఉండి ఫైళ్లను ఒకరి నుంచి మరొకరికి ఆన్‌లైన్‌లో పంపించుకునే అవకాశం ఉంటుందని వివరించారు. దరఖాస్తులు, ఫైళ్ల ప్రస్తుత స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి కూడా ఈ వ్యవస్థ దోహదపడుతుందని తెలిపారు.

నవంబర్ 15 నుండి అన్ని ప్రభుత్వ శాఖల్లో పేపర్ లెస్ విధానం అమలు కానుందని తెలిపారు

ప్రతి ప్రభుత్వ శాఖకు సంబంధించిన విధులు, అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక డిజిటల్ మాడ్యూల్స్ రూపొందించినట్లు చెప్పారు. రెవెన్యూ శాఖలో పంచనామాలు, మరణ ధ్రువీకరణ పత్రాలు తదితర సేవలకు సంబంధించిన కార్యకలాపాలు, ఇంజినీరింగ్ శాఖలో ఆ శాఖకు సంబంధించిన పనులు ,అని ప్రభుత్వ శాఖల పరిధిలోనే డిజిటల్ విధానంలో నిర్వహించుకునేలా వ్యవస్థను రూపొందించినట్లు తెలిపారు. ఉద్యోగులందరూ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని డిజిటల్ విధానాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి,జిల్లా ట్రెజరీ అధికారి బి.శ్రీనివాస్,పి. ఏ .ఓ .వి.ఎస్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న 2BHK గృహాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సమీక్ష

మహబూబ్ నగర్ : లబ్ధిదారులకు పంపిణీ చేయనున్న 2BHK గృహ సముదాయాల్లో అవసరమైన 5మౌలిక వసతుల కల్పనకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (హాదీ) మధుసూదన్ నాయక్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలోాణ (నశీబంఅఅస్త్ర), ణజుజులు,ూజులు, మిషన్ భగీరథ జుజులు, Dy.EE\T, AE\T, EE (PH) మరియు విద్యుత్ శాఖ ూజులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2BHK గృహ సముదాయాల్లో తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల పనుల పురోగతిని శాఖల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పురోగతిలో ఉన్న పనులు, ఇంకా చేపట్టాల్సిన పనులు, అలాగే పనుల పూర్తికి ఎదురవుతున్న సమస్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

లబ్ధిదారులకు 2BHK గృహాలను పంపిణీ చేసే సమయానికి అన్ని అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యత క్రమంలో వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

గృహాల పంపిణీకి ముందుగానే తాగునీరు, విద్యుత్, రహదారులు, డ్రైనేజీ మరియు ఇతర ప్రాథమిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణ పి.డి.ఉ పేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రెండేళ్లయినా తీరని మహేశ్వరం మెడికల్ కాలేజీ కష్టాలు!

ఇబ్రహీంపట్నం, నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : అన్ని వసతులతో శాశ్వత మెడికల్ కళాశాల భవనాన్ని నిర్మించాలని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంగళ్‌పల్లిలోని భారత్ కాలేజీలో తాత్కాలికంగా విద్యనభ్యసిస్తున్న మహేశ్వరం ప్రభుత్వ మెడికల్ కాలేజీని పరిశీలించి, వివిధ రకాల సమస్యలను ఎదుర్కుంటున్న విద్యార్థులను మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, తదితర బీఆర్ఎస్ బృందంతో పరామర్శించి, విద్యార్థులు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అన్ని మౌలిక వసతులతో కూడిన శాశ్వత మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు కనీస వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందిందని దుయ్యబట్టారు. గత మూడేళ్లుగా అద్దె భవనంలోనే కొనసాగుతున్న మహేశ్వరం ప్రభుత్వ



మెడికల్ కళాశాలలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలకు సుమారు రూ. 18 లక్షల అద్దె చెల్లిస్తున్నప్పటికీ విద్యార్థులకు అవసరమైన కనీస వసతులు కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థులకు కనీస అవసరాలైన వసతి గృహం, క్యాంటీన్ సౌకర్యాలు అందుబాటులో లేవని, దీంతో చదువుతో పాటు రోజువారీ జీవనంలోనూ అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని వాపోయారు. గత మూడేళ్లుగా కలెక్టర్, ఆర్డీఓలు సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ ఆ హామీలు కార్యరూపం దాల్చడం లేదని విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు తక్షణమే ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేయాలని, నాణ్యమైన భోజనం అందించేందుకు క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను యుద్ధప్రాతిపదికన కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యల పట్ల ప్రభుత్వం, ఉన్నతాధికారులు నిర్లక్ష్యం వీడాలని, మూడేళ్లుగా కొనసాగుతున్న సమస్యలకు ఇకనైనా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అద్దె భవనానికి నెలకు లక్షల రూపాయలు వెచ్చిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించలేకపోవడంపై సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. విద్యార్థుల ఆందోళనకు ప్రభుత్వం స్పందించి, తక్షణమే వసతి గృహం, క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రైతు బందు జిల్లా మాజీ అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, దండెం రాంరెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఛైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, బూడిద రాంరెడ్డి, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కూకట్‌పల్లిలో ముకుంద జ్యువెలరీ ప్రారంభం

-మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా 14వ బ్రాంచ్ ప్రారంభం

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) నవంబర్ 05: కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ మెట్రో స్టేషన్ సమీపంలోని పీఎన్ఆర్ ఎంపైర్ మాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ముకుంద జ్యువెలరీ 14వ బ్రాంచ్‌ను రాష్ట్ర మంత్రి డి. శ్రీధర్ బాబు బుధవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యువెలరీ యాజమాన్యానికి మంత్రి శ్రీధర్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన సేవలతో వినియోగదారుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో ముకుంద జ్యువెలరీ చైర్మన్ బత్తి నర్సింహారెడ్డి, డైరెక్టర్లు డాక్టర్ నిఖిత రెడ్డి, దాచపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్మూర్ పట్టణంలోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎంలో చోరీకి యత్నం



ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మునిసిపల్ పట్టణం కేంద్రం లోని యాక్సిస్ బ్యాంక్ ఏటీఎం లోకి రాత్రివేళ ఇద్దరు దుండగులు ప్రవేశించారు.రాడ్ సాయంతో ధ్వంసం చేశారు. అనంతరం నగదు ఎత్తు కెల్లెందుకు యత్నించారు. అయితే నగదు ఉన్న బాక్సులు ఓపెన్ కాకపోవడంతో నిందితులు అక్కడి నుంచి పారిపోయారు సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు నిందితులు ఏటీఎం ధ్వంసం చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీ. ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు.

రామచంద్ర పల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి మందిర భూమి పూజ

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండలం రామచంద్ర పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అభయాంజనేయ స్వామి మందిర భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారు. హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందేలా ఆలయ నిర్మాణం జరగడం సంతోషంగా ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి గారికి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించిన రామచంద్ర పల్లె కాలనీవాసులు మరియు ఆలయ కమిటీ సభ్యులు.

ఈ కార్యక్రమంలో రామచంద్ర పల్లి సర్పంచ్ భూషణ్ గారు గ్రామ నాయకులు చిన్న సాయిలు గారు. రమేష్ గారు. ప్రభాకర్ గారు మహేష్ గారు ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ గోనె రఘు గారు ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. సాయిబాబా గౌడ్ గారు. డిసిసి కార్యదర్శి సాయినాథ్ గౌడ్ గారు కౌన్సిలర్లు



నవీన్ గారు. ప్రసాద్ గారు. గంగోలి గారు. భూపేందర్ గారు. బోగడ మీద సుమన్ గారు ఆర్మూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శాంతి గారు ఆర్మూర్ పట్టణ నాయకులు దామోదర్ గారు. మురళి గారు చిట్టి రెడ్డి గారు. మహేందర్ గారు. ఈ ఏరియా రెడ్డి గారు శ్రీనివాస్ గౌడ్ గారు. రాకేష్ రెడ్డి గారు. మరియు ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు. భక్తులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన రాష్ట్ర కౌన్సిల్ మెంబర్

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 4 (విజాన్ ఆంధ్ర) : నిర్మల్ లో నిన్న జరిగిన మహా పాదయాత్ర ముగించుకొని అంకాపూర్ లోని గౌరవ ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి గారి అంకాపూర్ లోని ఇంటి కి సాయంత్రం సమయంలో విచ్చేసినటు వంటి గౌరవ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ జేమ్స్ అనిల్ కుమార్.

రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలలో గెలిచి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అయినందుకు వారు అభినందలు తెలియజేస్తూ రెడ్ క్రాస్ సొసైటీ కి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని రెడ్ క్రాస్ సొసైటీ ఈ జిల్లాలో సేవా కార్యక్రమాలు విస్తృత పరిచి పేద ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని మంత్రి సూచించారు.

రెడ్ క్రాస్ సొసైటీ కి తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని ఆయన తెలియజేశారు.

పిల్లల చిరునవ్వే ప్రభుత్వానికి పెద్ద బహుమతి..

తెలంగాణ స్టేట్ బ్యూరో, నవంబర్ 04, విజన్ ఆంధ్ర: ప్రభుత్వ పాఠశాలల పిల్లల విషయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరోసారి తన ప్రత్యేక శ్రద్ధను చూపించారు. పిల్లలకు ఇచ్చిన యూనిఫాంలు నచ్చాయా? రంగు బాగుందా? డిజైన్ నచ్చిందా? అని అధికారులను కాదు, నేరుగా పిల్లలనే అడిగి తెలుసుకోండి అని ఆదేశించారు. పిల్లల అభిప్రాయమే (ఫీడ్‌బ్యాక్) తదుపరి నిర్ణయాలకు ఆధారం కావాలని స్పష్టం చేశారు.

ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ బోధి పెవిలియన్‌లో వివిధ శాఖల పరిధిలోని ప్రభుత్వ వసతిగృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాంలు, కిట్ల పంపిణీపై ముఖ్యమంత్రి ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.

ఈ సారి యూనిఫాం సూపర్..!

గతంతో పోలిస్తే ఈ సారి ఎంతో నాణ్యమైన యూనిఫాంలు, ఆకర్షణీయమైన రంగులు, ఆధునిక డిజైన్లతో అందజేశామని సమీక్షలో ముఖ్యమంత్రి తెలిపారు. కేవలం యూనిఫాం మాత్రమే కాదు, పిల్లలకు కావాల్సిన ప్రతి వస్తువును ఒకే కిట్‌గా అందించామని అధికారులు వివరించారు.

ఆ కిట్‌లో ఏమున్నాయంటే..

యూనిఫాంలు, టైలు, బెల్టులు, ఐడీ కార్డులు, షూలు, సాక్సులు, ప్లేట్లు, గ్లాసులు, కటోరాలు, కార్పెట్లు, స్కూల్ బ్యాగులు.. ఇలా పిల్లలకు కావాల్సినవన్నీ.

ఈ పంపిణీ దాదాపు పూర్తయిందని అధికారులు తెలియజేశారు. ఒకట్రెండు సంస్థల పరిధిలో కొన్ని వస్తువుల పంపిణీ 95 శాతం వరకు పూర్తయిందని వివరించగా, “మిగిలిన 5 శాతం కూడా వెంటనే పూర్తి చేయండి. ఒక్క విద్యార్థి కూడా మిగిలిపోకూడదు” అని ముఖ్యమంత్రి గట్టిగా ఆదేశించారు.

పిల్లల ఇష్టమే.. వచ్చే ఏడాది డిజైన్ మారొచ్చు!

విద్యార్థుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరించడం వల్ల భవిష్యత్తులో ఎక్కువ మంది విద్యార్థులు కోరుకునే రంగులు, డిజైన్లకు ప్రాధాన్యం ఇవ్వవచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. పిల్లలకు ఏ రంగు ఇష్టం? ఏ డిజైన్ సౌకర్యంగా ఉంది? ఏ వస్తువు నాణ్యత బాగుంది? ఏది మార్చాలి? అనే వివరాలను క్షేత్ర స్థాయిలో సేకరించాలని సూచించారు.

పిల్లలు చెప్పిన అభిప్రాయాల ఆధారంగానే వచ్చే ఏడాది యూనిఫాంల రంగులు, డిజైన్లు ఖరారు చేయాలని, పిల్లలకు నచ్చని వాటిని మార్చేయాలని ఆదేశించారు.

వచ్చే ఏడాదికి ఇప్పుడే ప్లాన్.. స్కూల్ తెరిచిన రోజే పూర్తి కిట్

వచ్చే ఏడాదికి విద్యార్థులకు అందజేసే యూనిఫాంలు, ఇతర సామగ్రికి సంబంధించి విధివిధానాలను (ఎస్‌వోపీ) ఇప్పుడే రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చివరి నిమిషంలో హడావుడి వద్దని, ముందస్తు ప్రణాళికతోనే ముందుకు వెళ్లాలని చెప్పారు. విద్యార్థులకు అందజేసే వస్తువుల జాబితా రూపకల్పన నుంచి, టెండర్లు, సరఫరా, అందజేత వరకు ప్రతిదీ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని చెప్పారు. పాఠశాలలు తెరిచిన రోజునే మొత్తం వస్తువులు అందేలా ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.

“స్కూల్ మొదలైన రోజే పిల్లలు కొత్త యూనిఫాం వేసుకుని, కొత్త బ్యాగ్ తగిలించుకుని, కొత్త షూ వేసుకుని సంతోషంగా స్కూల్‌కు రావాలి. అదే మనం చూడాలనుకుంటున్న దృశ్యం” అని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రభుత్వ స్కూల్ పిల్లలు కూడా గర్వంగా..

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు కూడా ప్రైవేట్ స్కూల్ పిల్లలతో సమానంగా, గర్వంగా స్కూల్‌కు రావాలని ముఖ్యమంత్రి అన్నారు. నాణ్యమైన యూనిఫాం, మంచి కిట్ అందిస్తేనే పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, చదువుపై ఆసక్తి పెరుగుతుందని పేర్కొన్నారు.

పేదరికం కారణంగా ఏ పిల్లాడు కూడా చదువుకు దూరం కాకూడదని, ప్రభుత్వమే వారికి అన్నీ అందిస్తుందనే భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ సమీక్షలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ ఎన్. శ్రీధర్, సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్, రాష్ట్ర గిరిజన, వెనుకబడిన తరగతుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



పర్యావరణాన్ని కాపాడటానికి 41 ఏళ్లుగా ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని బుధవారం సంతలో ప్లాస్టిక్ వాడకం పర్యావరణానికి ముప్పుగా ఉంటుందని బదులుగా బట్ట జ్యూట్ పేపర్ సంచులను 41 ఏళ్లుగా ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక వేత్త కొట్టురు అశోక్ వినూత్నంగా కృషి చేస్తున్నారు. కొట్టు రూ అశోక్ మాట్లాడుతూ. పర్యావరణ. పరిరక్షణ కోసం వినూత్నంగా కృషి చేస్తున్న గత 41 సంవత్సరాలుగా బుధవారం ఆర్మూర్ సంతలో ప్లాస్టిక్ కవర్ల వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తున్నారు. తన సొంత ఖర్చులతో లక్షలాది మందికి బట్ట జూట్ పేపర్ సంచులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలకు అశోక్ పిలుపు నిచ్చారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కోయిల్‌కొండ, నవంబర్ 4 (విజన్ ఆంధ్ర): కోయిల్‌కొండ మండల కేంద్రంలోని వీరభద్ర పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ నాగరాజు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. రోజురోజుకూ ఆధునిక సాంకేతికత పెరుగుతున్న కొద్దీ, అదే స్థాయిలో సైబర్ మోసాలు కూడా పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ప్రలోభాలతో అమాయకులను మోసం చేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎవరివైనా అపరిచిత లింకులు (ఖఅఎఅశీఎఅ ూఅఅఎం) వచ్చినప్పుడు, అలాగే లాటరీలు, ఉద్యోగాలు, బహుమతుల పేరుతో వచ్చే అనుమానాస్పద ఫోన్ కాల్స్ పట్ల విద్యార్థులు, యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే, ఎలాంటి భయం లేకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా సిడిఆర్

57 వేల రూపాయలు అందజేత

నాగర్ కర్నూలు జిల్లా, (ఫోటో జర్నలిస్ట్ మల్లేష్ బాబు) నవంబర్ 4 తెలకపల్లి మండలంలోప్రభుత్వ ఉన్నత పాఠశాల ల్లో చదువుతున్న 8, 9 ,10 తరగతుల ఉత్తమ పేద విద్యార్థులకు బుధవారం నగదు ప్రోత్సాహ బహుమతులు అందజేశారు దాత చీమర్ల దామోదర్ రెడ్డి (సిడిఆర్) విడుదల చేసిన మూడు నెలల నగదు ప్రోత్సాహ బహుమతి రూ.57 వేలు స్థానిక సిఎల్ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ రాజమహేందర్ రెడ్డి, ద్వారా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా రాజమహేందర్ రెడ్డి, ఎంపీడీవో తరుణ్,లు మాట్లాడుతూ దాత అందిస్తున్న ప్రోత్సాహకాలను పొందిన విద్యార్థులు చదువు ద్వారా రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు, గౌరెడ్డిపల్లి,తెలకపల్లి,తదితర చోట్ల విద్యార్థులకు బహుమతులు అందజేశారు, కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివ ప్రసాద్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులు వెంకటయ్య తిరుమలేష్ వెంకటేష్ రామకృష్ణ అరుణ శ్యామ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆలూరు గ్రామంలో నూతన గ్రంథాలయం ప్రారంభం

ఆర్మూర్ నిజామాబాద్ జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూరు మండల కేంద్రంలో గ్రామ యువకుల కోరిక మేరకు ఆలూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు మరియు ఆలూర్ సర్పంచ్ ముక్కెర విజయ్ గారి విన్నపం మేరకు. చైర్మన్ రాజిరెడ్డి గారి నిధులతో 12 వేల పుస్తకాలతో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గారు.

ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజిరెడ్డి గారు ఆలూరు సర్పంచ్ ముక్కెర విజయ్ గారు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైయస్ గారు ఆర్మూర్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ రఘు గారు.

ఆర్మూర్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిబాబా గౌడ్ గారు డిసిసి కార్యదర్శి సాయినాథ్ గౌడ్ గారు కౌన్సిలర్లు నవీన్ గారు ప్రసాద్ గారు గంగోలి గారు భూపేందర్ గారు ఆర్మూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శాంతి గారు గంగాధర్ గౌడ్



గారు. సొసైటీ చైర్మన్ అశోక్ గారు ఆర్మూర్ పట్టణ నాయకులు దామోదర్ గారు జిమ్మీ రవి గారు మురళి గారు చిట్టి రెడ్డి గారు మహేందర్ గారు ఏలియా రెడ్డి గారు శ్రీనివాస్ గౌడ్ గారు రాకేష్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి

- కోయిలకొండ మండలంలోని అభంగపట్నంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ

కోయిలకొండ, నవంబర్ 4 (విజన్ ఆంధ్ర) : కోయిలకొండ మండలంలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని అభంగపట్నం గ్రామంలో గల పశు ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ యాదగిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సిర్ర వంశీ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో కరువును అధిగమించి పాడి పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి రైతుపై ఉందన్నారు. మూగజీవాల సంరక్షణ కోసం ప్రభుత్వం వ్యవసాయ భూములలోనే పశుగ్రాసాన్ని పెంచేందుకు ఉచితంగా విత్తనాలను సరఫరా చేస్తోందని, రైతులు ఈ సదవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.



ఉచిత వైద్య సేవలు.అనంతరం పశు వైద్యాధికారులు పశువులకు ఉచితంగా గర్భకోశ వ్యాధుల చికిత్సలు అందించారు. చిన్న దూడలకు నట్టల నివారణ మందులను తాపించారు. పశువులకు చూడి పరీక్షలు నిర్వహించి, అవసరమైన ఉచిత మందులను పంపిణీ చేశారు. అలాగే, పశువుల ఆరోగ్యం పట్ల శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెరుగైన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ నరేందర్, అభంగపట్నం వీఎల్‌వో చందర్, పశు వైద్య సిబ్బంది హర్షవర్ధన్, జి. సురేందర్, సతీష్, శిక్షణ వైద్యాధికారులు, గోపాల మిత్రులు బి. వెంకటనారాయణ, రామకృష్ణ, రాములు, తదితరులతో పాటు భారీ సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

చిలిపిచేడ్ లో పలు నూతన భవనాల ప్రారంభోత్సవం

చిలిపిచేడ్ నవంబర్ 4 విజన్ ఆంధ్ర : మెదక్ జిల్లా చిలిపిచేడ్ మండల కేంద్రంలో బుధవారం నాడు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి చిలిపిచేడ్ గ్రామ మహిళా సంఘభవనంతో పాటు, మండల మానవ వనరుల కేంద్రం (ఎంమ్మార్సి), సైన్స్ ల్యాబ్, భవిత కేంద్రం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 90 లక్షల వరకు మండల కేంద్రంమైన చిలిపిచేడ్ విద్యార్థుల యొక్క సమస్యలు తీరడానికి మండల వనరుల కేంద్రం ఎమ్మార్సీ భవనంకు రూ.41 లక్ష, సైన్స్ ల్యాబ్కు రూ.12 లక్షలు, భవిత కేంద్రంకు రూ. 9 లక్షలు, మహిళా సమాఖ్య భవనం రూ. 10లక్షలు, కాంపౌండ్ వాల్ రూ.10 లక్షలు, కిచెన్ షెడ్ రూ.4 లక్షలు, వాష్ రూమ్ రూ.4 లక్షలు పనులు పూర్తయినందున నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతరెడ్డి ఆయా భవనాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను ఉద్దేశించి హామీలను ప్రభుత్వం ఆటకెక్కించారని మహిళలకు 2500 నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి మహిళలకు వృద్ధులకు వితంతువులకు పెన్షన్ల పెంపును ఇప్పటివరకు పెంచలేదని విమర్శించారు అలాగే రైతులకు సకాలంలో యూరియా అందించడంలో పూర్తిగా విఫలమైందని ప్రస్తుతం యాసంగి సీజన్లో రైతులను పూర్తిగా పంటలను వేయకూడదని చెపుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సరఫరా లో పూర్తిగా విఫలమైందని కెసిఆర్ ఆయంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ను అందించారని



ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 24 గంటలకు బదులుగా 6 గంటలకు 9 గంటలు మాత్రమే సరఫరా చేస్తుందని దుయ్యబట్టారు ఇకనైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. గ్రామ సర్పంచ్ సూచనల మేరకు గ్రామంలో విద్యుత్ సమస్యలను నీటి సమస్యలను సిసి రోడ్ల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జూల అనిల్,ఉపసర్పంచ్ రాములు, సొసైటీ చైర్మన్ ధర్మారెడ్డి, సర్పంచులు రాములు, ప్రవంతి రాందాస్ గౌడ్, బల్వంత్ రెడ్డి, కూన్య, పాండు, దరియా, మండల పార్టీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, పార్టీ నాయకులు దుర్గా రెడ్డి, ఎంసీ విట్టల్, సంగా గౌడ్, షఫీ, లక్ష్మణ్, నదరి విట్టల్,యాదగిరి, వీరాస్వామి, విష్ణు వర్ధన్ రెడ్డి, సత్వం, నవీన్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మెట్ల శిక్షణ కార్యక్రమం

ముధోల్: నవంబర్ 04:విజన్ ఆంధ్ర : ముధోల్ మండల కేంద్రంలోని మండల పరిషత్తు కార్యాలయంలో బుధవారం వీబీజీ – రాంజీ పథకం పై మెట్ల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో శిరీష మాట్లాడుతూ ప్రతి మెట్లు 30 – 40 మంది కూలీలకు నియమించినట్లు తెలిపారు.ఉ పాధి పనులపై అవగాహన కల్పించారు. కొలతల ప్రకారం పనులను చేయాలన్నారు. ప్రతిరోజు మస్టర్ రోల్ ను సక్రమంగా ఉండాలన్నారు. ఏలాంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా పనులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లవ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

పురుగుల మందు తాగి ఆటో డ్రైవర్ ఆత్మహత్య



జన్నారం, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర) : పురుగుల మందు తాగి ఆటో డ్రైవర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో జరిగింది. బుధవారంరోజు న జన్నారం ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపన వివరాల ప్రకారం మండలంలోని చింతగూడ గ్రా మానికి చెందిన బాదావత్ రాజ్య నాయక్ (42) ఆటో నడుపుకుంటూ జీవిస్తూ కుటుంబాన్ని పోషిం చే క్రమంలో అతని ఆటోకు రిపేర్ రావడంతో అ ప్పులు చేసి ఆటోను బాగు చేయించుకున్నాడు. మరల గత నెలలో ఆటో బోల్తా పడగ ఆటోను బా గు చేసుకోలేక చేసిన అప్పులు తీర్చలేక కుటుం బా న్ని ఎలా పోషించాలని బాధపడుతూ మనస్థాపాని కి గురై మంగళవారం రోజున గుర్తు తెలియని పురు గుమందు తాగి గ్రామ శివారులో గల గోదావరి ఒడ్డున పడి ఉండడం తెలుసుకున్న కుటుంబ స భ్యులు చికిత్స నిమిత్తం జన్నారంలోని ప్రవేట్ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం జగి త్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రా జ్య నాయక్ ను డాక్టర్ పరీక్షించి చనిపోయాడని తెలిపారని అతని భార్య బాధవత్ కవిత ఇచ్చిన పిర్యాదు మేరకి నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కోయిలకొండ మండలంలో సంచలనం సృష్టించిన సునీత హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్.. జైలుకు తరలింపు

కోయిలకొండ, నవంబర్ 2 (విజన్ ఆంధ్ర): కోయిలకొండ మండలంలోని చింతలతాండ గ్రామంలో గత నవంబర్ 2న మధ్యాహ్నం చోటుచేసుకున్న కాట్రావత్ సునీత (26, భర్త: బాలరామ్, కులం: ఎస్టీ–లంబాడా) హత్య కేసుకు సంబంధించి పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మాన్య నాయక్ (తండ్రి: మాణిక్య నాయక్), ఆయన మరుదలైన కాట్రావత్ పార్వతి (భర్త: పాండు నాయక్) ఇద్దరిని నేడు (మంగళవారం) మధ్యాహ్నం చింతలతాండ బస్ స్టాప్ వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న నిందితులను విచారించగా వారు తాము చేసిన నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు వారిని అరెస్ట్ చేసి, జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం మహబూబ్‌నగర్ గౌరవ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ (ఎక్సైజ్ & ప్రొబేషన్) జడ్జి ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు.?ఈ కేసులో ఇంకా పరారీలో ఉన్న మిగతా ఇద్దరు నిందితులను కూడా త్వరలోనే పట్టుకుని అరెస్ట్ చేస్తామని మహబూబ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ వెల్లడించారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా నర్సింహాచారి..

- ప్రధాన కార్యదర్శిగా మహేశ్వర్ చారి ఘన విజయం!
- ప్రశాంతంగా ముగిసిన పెద్దశంకరంపేట స్వర్ణకార సంఘం ఎన్నికలు
- అధ్యక్షుడిగా 21 ఓట్ల మెజార్టీతో ఏ. నర్సింహాచారి గెలుపు
- ప్రధాన కార్యదర్శిగా 26 ఓట్ల ఆధిక్యంతో టీ. మహేశ్వర్ చారి విజయం
- పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించిన ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిషోర్

పెద్ద శంకరంపేట్, నవంబర్ 4: విజన్ ఆంధ్ర: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి పదవులకు తీవ్ర పోటీ నడుమ ఉత్కంఠభరితంగా ఈ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంఘంలో మొత్తం 162 మంది ఓటర్లు ఉండగా, అందులో 147 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. తాజాగా వెలువడిన తుది ఫలితాల ప్రకారం.. అధ్యక్ష పదవికి పోటీ చేసిన ఏ. నర్సింహాచారికి 80 ఓట్లు రాగా, తన సమీప ప్రత్యర్థి ఏ. కృష్ణకాంత్‌కు 59 ఓట్లు వచ్చాయి. దీంతో 21 ఓట్ల ఆధిక్యంతో నర్సింహాచారి అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. అలాగే ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) పదవికి జరిగిన పోటీలో టీ. మహేశ్వర్ చారికి 84 ఓట్లు రాగా, ప్రత్యర్థి కే. చంద్రశేఖర్‌కు 58 ఓట్లు పోలయ్యాయి. దీంతో 26 ఓట్ల మెజార్టీతో మహేశ్వర్ చారి ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు.



ఈ ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు బోయికాడి శ్రీనివాస్, కిషోర్ పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేశారు. ఈ ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లుగా మోహన్, విష్ణు, సందీప్, శివకుమార్, సతీష్ వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను సంఘం సభ్యులు పూలమాలలతో సత్కరించి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.

కన్నాల రైతు వేదికలో ఆగ్రో ఫారెస్ట్రీపై రైతులకు అవగాహన

- తక్కువ నీటితో సాగు చేసే పంటలపై దృష్టి సారించాలి

- ఉద్యాన అధికారి అర్చన

బెల్లంపల్లి, నవంబర్ 4 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి క్లస్టర్ పరిధిలోని కన్నాల రైతు వేదికలో బుధవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆగ్రో ఫారెస్ట్రీ (వ్యవసాయ అడవుల పెంపకం) పంటల సాగుపై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల అటవీ పంటల సాగు విధానాలు, యాజమాన్య పద్ధతులు, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా బెల్లంపల్లి ఉద్యాన అధికారి అర్చన మాట్లాడుతూ.. శ్రీగంధం, టేకు, సరుగుడు, యూకలిప్టస్, మునగ తదితర చెట్ల సాగు విధానాలు, వాటి యాజమాన్య పద్ధతులను వివరించారు. వెదురు సాగుకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీల గురించి తెలియజేశారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నా సుకుమారి మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశాల నేపథ్యంలో తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని పంటల సాగు చేపట్టాలని పేర్కొన్నారు.

ఆత్మ చైర్మన్ రౌతు సత్తన్న మాట్లాడుతూ.. ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మునగ, టేకు, సరుగుడు మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు అదనపు ఆదాయం పొందేందుకు కృషి చేయాలని అన్నారు.

కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ మహేశ్ ఆగ్రో ఫారెస్ట్రీ ప్రాముఖ్యతను వివరిస్తూ.. వ్యవసాయంతో పాటు చెట్ల పెంపకం చేపట్టడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అటవీ పంటల ఉత్పత్తులను విక్రయించేందుకు అవసరమైన అనుమతులు, నిబంధనలపై ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ భీమా రాజేష్ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో కన్నాల గ్రామ సర్పంచ్, ఫీల్డ్ ఆఫీసర్ రాహుల్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

నూతన తహశీల్దార్‌కు సర్పంచుల ఫోరం సన్మానం

దౌల్తాబాద్,నవంబర్ 4(విజన్ ఆంధ్ర): ఇటీవల దౌల్తాబాద్ మండల నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఉదయశ్రీని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అల్లి శేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ శాఖ తరఫున సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో నెలకొన్న రెవెన్యూ సంబంధిత సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు. నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఉదయశ్రీకి మండల ప్రజాప్రతినిధులు, నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సయ్యద్



రహీమొద్దీన్, గాజులపల్లి సర్పంచ్ పంజా స్వామి, కోనాయిపల్లి సర్పంచ్ శ్రీనివాస్, దీపాయంపల్లి సర్పంచ్ గజ్వేల్ దుర్గేశ్, హైమద్‌నగర్ సర్పంచ్ అలీ, లింగరాజ్‌పల్లి సర్పంచ్ ప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రమౌళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



మహిళలు స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి చెంది రణించాలి

- హెర్బల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం

జన్నారం, నవంబర్ 04 (విజన్ ఆంధ్ర) : మహిళలు స్వయం ఉ పాధి అవకాశాలను సద్వినియోగం చే సుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జన్నారం ఏపీఎం లలిత సూచించారు. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవల ప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆ ధ్వర్యంలో నిర్వహించిన ఏంఎస్ డిపి 158 హెర్బ ల్ ధూప్ స్టిక్స్ తయారీ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన మహిళలకు బుధవారం రోజున మం డలకేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో శి క్షకురాలు జొన్నలక్ష్మి,ఏపీఎం లలిత, మండలమహి ళా సమాఖ్య అధ్యక్షురాలు వరలక్ష్మిల చేతుల మీ దుగా మహిళలకు సర్టిఫికెట్లను అందజేశారు. అ నంతరం ఏపీఎం లలిత మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకొని మ హిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి ఆర్థిక స్వావలంబన సాధించాలని సూచించారు. హెర్బల్ ధూప్ స్టిక్స్, అగరబత్తులు, ఆవుపేడ ప్రమిదలు త దితర ఉత్పత్తులను తయారు చేసి మార్కెట్లో మం చి గుర్తింపు పొందాలని తెలిపారు. మహిళలు త యారు చేసిన ఉత్పత్తుల విక్రయాలకు ఐకేపీ తర ఫున అవసరమైన సహకారం అందించడంతో పా టు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఈడీఐఐ ప్రాజెక్ట్ ఆఫీసర్ బుక్యా దేవేందర్ నాయక్, మాస్టర్ ట్రైనర్ అలేఖ్య, వివోఏలు ముల్కాల రవీందర్, రాథోడ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కార్తిక వనభోజనాలకు ప్రముఖులకు ఆహ్వానం



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర బ్యూరో): శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 22వ తేదీన నిర్వహించనున్న కార్తీక వనభోజన మహోత్సవానికి పలువురు ప్రముఖులకు ఆహ్వాన పత్రికలు అందజేశారు.

ఈ సందర్భంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ,ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు అండ్ వాణిజ్యం తెలంగాణ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును, కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు, కె.పి. వివేకానందను, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ ను, మాజీ కేంద్ర మంత్రి, సముద్రాల వేణుగోపాల చారిని, గాంధీ భవన్ పిఆర్వో కప్పర హరిప్రసాద్ రావును కలిసి ఆహ్వానించారు. అదేవిధంగా పలువురు ఇతర ప్రముఖులకు కూడా ఆహ్వాన పత్రికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గోగులపాటి కృష్ణమోహన్, ప్రధాన సలహాదారు సర్వేపల్లి రమేష్, కార్యవర్గ సభ్యులు గడ్డం రాంబాబు, పురోహితుల హరి రాఘవేంద్ర, సింహాచలం శ్రీధరాచార్యులు, శ్రీరంగం గోపికృష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కార్తీక మాస ఆధ్యాత్మిక విశిష్టతను చాటుతూ, బ్రాహ్మణ కుటుంబాల మధ్య ఐకమత్యం, ఆత్మీయత, సాంస్కృతిక సంప్రదాయాలను పెంపొందించడమే ఈ వనభోజన మహోత్సవం ముఖ్య ఉద్దేశమని సంఘ ప్రతినిధులు తెలిపారు.

జర్నలిస్టుల స్థలాల కోసం ప్రత్యేక కార్యాచరణ పొంగులేటి

- అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తాం- మంత్రికి వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు,

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 4 (విజన్ ఆంధ్ర బ్యూరో): తెలంగాణలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక పాలసీని మరియు శాశ్వత పరిష్కారాన్ని రూపొందిస్తోందని రెవెన్యూ,గృహ నిర్మాణ ,పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి.శ్రీధర్ బాబు లకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని తెలిపారు.త్వరలోనే అరులైన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇళ్ల స్థలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మేడ్చల్ జిల్లా ప్రెస్ క్లబ్ భవన్ కోసం స్థలం కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కల్లేపల్లి రవిచంద్ర,ప్రధాన కార్యదర్శి పాక రవీందర్ ,ఉపాధ్యకులు పన్నాల బాల్ రెడ్డి, రవికిరణ్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు రామారావు,సీనియర్ జర్నలిస్టులు ఏం.హనుమంత్ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సాధుల నగర్ గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మి కృష్ణ



విజన్ ఆంధ్ర హత్నూర : హత్నూర మండల పరిధిలోని సాదుల నగర్ గ్రామంలో బుధవారం నాడు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను సాదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా సదుల నగర్ సర్పంచ్ లక్ష్మి కృష్ణ ఉపసర్పంచ్ పల్లవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి సిఎస్ఆర్ పండు నుండి ఆర్థిక సహకారం అందిస్తున్న వేక పరిశ్రమ యజమాన్యానికి పరిశ్రమ ప్రతినిధులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి కృష్ణ. ఉప సర్పంచ్ పల్లవి ప్రసాద్ సాదుల నగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విక్రాంత్ రెడ్డి గ్రామపంచాయతీ సభ్యులు బాసాడపు శ్రీ వాణి శ్రీకాంత్ గౌడ్ మంగలి నాగరాజు మంగాపురం అమృత వెంకటేశం గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

తెలంగాణ రక్షణ సేనలోకి భారీగా చేరికలు

- బోడ జనార్దన్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ.. 300 మంది చేరిక

- లింగాల రహదారి, సాగునీటి సమస్యలు పరిష్కరించాలి: బోడ జనార్దన్

బెల్లంపల్లి నవంబర్4 విజన్ఆంధ్ర: తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీలోకి భారీగా చేరికలు బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం చింతపూడి, లింగాల గ్రామాల్లో మాజీ కార్మిక శాఖ మంత్రి బోడ జనార్దన్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 300 మంది తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి బోడ జనార్దన్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు సత్వర న్యాయం కల్పించడం, రైతులకు గిట్టుబాటు ధరలు సాధించడం, రైతులను రాజులుగా చేయడమే పార్టీ అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని తెలిపారు.

రోడ్డు సౌకర్యం లేక ప్రజల అవస్థలు

కన్నెపల్లి మండలంలోని లింగాల గ్రామ ప్రజలు కనీస రవాణా



సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బోడ జనార్దన్ ఆవేదన వ్యక్తం చేశారు. లింగాల నుంచి వేమనపల్లి, కన్నెపల్లి మండల కేంద్రాలకు సరైన రహదారులు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో ఎవరైనా అనారోగ్యానికి గురైతే అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా చేరుకోలేని పరిస్థితి ఉందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సాగునీరు అందక రైతులకు నష్టం

విద్యుత్ సమస్యల కారణంగా పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మెట్టుపల్లి, ఏసయ్యపల్లి తదితర పరిసర గ్రామాల రైతులకు పీపీరావు ప్రాజెక్టు కాలువలో పూడిక తొలగించకపోవడంతో సాగునీరు అందడం లేదని పేర్కొన్నారు. కాలువల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో అనేకమంది రైతులు సాగుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కాలువల పూడికతీత పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

హామీలు అమలు చేయడంలో ప్రభుత్వాల వైఫల్యం

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని బోడ జనార్దన్ విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్, సాగునీరు వంటి మౌలిక సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపించారు. ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

చింతపూడి, లింగాల గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 300 మంది పార్టీలో చేరడం పట్ల పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ దుర్గం భానేష్, కన్నెపల్లి మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, వేమనపల్లి మండల అధ్యక్షుడు సాయి కిరణ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.